


# నవభూమి

## జిల్లా అనుబంధం

21 జూన్ ,2025 శనివారం పేజీలు:10

www.epaper.navabhoomi.in


# పేదల కలల సాకారం వైపు ఇందిరమ్మ ప్రభుత్వం పయనం

- వెంగళరావు సాగర్ గిరిజనులకు జీవనాధారం పునరుద్ధరణకు రూ.33 కోట్లు
- పునరుద్ధరణను గత పాలకులు విస్మరించారు
- రైతుల సంక్షేమానికి ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట
- అశ్వారావుపేట నియోజకవర్గ పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**కొత్తగూడెం జూన్ 20 నవభూమి ప్రతినిధి:** పేదల కలలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ప్రభుత్వం పయనిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం అశ్వారావుపేట నియోజకవర్గం లోని చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మరియు ములకలపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించి ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో 130 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా నునావత్ పార్వతి ఇందిరమ్మ,ఇంటి పనులకు మంత్రి భూమిపూజ నిర్వహించారు. అనంతరం తిప్పనపల్లి గ్రామంలో కోటి 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అన్నపురెడ్డిపల్లి మండలం మర్రిగూడెం గ్రామంలో 34 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అట్ల లక్ష్మి ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ నిర్వహించారు. ములకలపల్లి మండలం మాదారం గ్రామంలో 24 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా పుష్పలత ఇందిరమ్మ ఇంటి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ పర్యటనలో భాగంగా మొత్తం ఐదు హై లెవెల్ బ్రిడ్జి పనులు చంద్రుగొండ మండలం సీతాయి గూడెం 2/కి. మీ వద్ద 3.20 కోట్లు, అన్నపురెడ్డిపల్లి మండలం కంపగూడెం గ్రామం 1/0 కి. మీ వద్ద 3.25 కోట్లు, ములకలపల్లి మండలం చింతలపాడు 3/4 కి. మి వద్ద 2.10 కోట్లు మరియు ములకలపల్లి మండలం పాతూరు గ్రామం 0/400 కి. మి వద్ద 1.60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న హై లెవెల్ బ్రిడ్జ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవాడి సొంతింటి కల సహకారం చేసేందుకు గాను మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లను మంజూరు చేశామన్నారు. దీనిలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా ఈ గిరిజన ప్రాంతానికి 1000 అదనపు ఇందిరమ్మ ఇండ్లను కూడా మంజూరు చేశామన్నారు. తిప్పనపల్లి గ్రామంలో 130 ఇండ్లు మంజూరు అయ్యాయని, అందులో 75 పైగా ఇళ్ల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతుందని, మిగిలిన ఇండ్ల నిర్మాణం కూడా వేగవంతంగా చేపట్టాలని లబ్ధిదారులను మంత్రి కోరారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు దశలవారీగా ప్రతి సోమవారం నిధులను విడుదల చేయడం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 17 వేల కోట్లు రుణమాఫీ చేయగా, ప్రస్తుత ప్రభుత్వం 10 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయలను రైతులకు మాఫీ చేసిందన్నారు. రైతు భరోసా పథకం కింద ఇటీవల తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసినట్లు మంత్రి చెప్పారు. పేదల సంక్షేమానికై ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో పేదల సంక్షేమానికి పెద్దపీట ఈ ఇందిరమ్మ ప్రభుత్వం వేస్తుందని అన్నారు.

చంద్రుగొండ మండలంలోని వెంగళరావు సాగర్ ప్రాజెక్టు పునరుద్ధరణకు 33 కోట్లు మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. అశ్వారావుపేట నియోజకవర్గ పర్యటనలో భాగంగా మంత్రి వెంగళరావు సాగర్ ప్రాజెక్ట్ పునర్నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రాజెక్టు మరమ్మత్తులు, సర్క్యులర్ బీచ్ నిర్మాణం తదితర పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. 2019 వరదల్లో తీవ్రంగా దెబ్బతిన్న ఈ ప్రాజెక్టు సమస్యను గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ప్రాంత రైతులకు వెంగళరావు సాగర్ ప్రాజెక్టు జీవనాధారం అని అన్నారు. గత ప్రభుత్వానికి ఈ గిరిజన ప్రాంతం ఇందులోని పంట పొలాలు కనిపించలేదని, పెద్ద పెద్ద ప్రాజెక్టులు వైపే చూసింది కానీ, కనీసం ఆలోచన లేకుండా వెంగళరావు ప్రాజెక్ట్ మరమ్మతులకు నిధులు ఇవ్వలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కృషితో ఈ ప్రాజెక్టుకు జీవం పోసే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా చిట్ట చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రాజెక్టులకు గౌరవం ఇవ్వని వారి పాలనతో పోలిస్తే ప్రజల ఆశయాలకు అనుగుణంగా వారి ఆశయాలను నెరవేర్చే విధంగా ఈ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని మంత్రి చెప్పారు. ఈ పర్యటనలో హౌసింగ్ పిడి శంకర్, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వరరావు, జిల్లా అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం

# దరఖాస్తుల ఆహ్వానం

- సివిల్స్‌లో ప్రిలిమ్స్ పాసైన తెలంగాణ అభ్యర్థులు అర్హులు
- 23 నుంచి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ
- మెయిన్స్‌కు ఎంపికైన వారికి రూ.లక్ష చొప్పున ఆర్థిక ప్రోత్సాహకం
- తొలిసారిగా సింగరేణి కార్మికుల పిల్లలకూ రూ.లక్ష చొప్పున సాయం

సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్



**కొత్తగూడెం జూన్ 19 నవభూమి ప్రతినిధి:**దేశంలోనే ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ పరీక్షకు సన్నద్ధమవుతున్న తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు ఆర్థిక ప్రతిబంధకాలను తొలగించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచనతో సింగరేణి కాలరీస్ రూపొందించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ శుక్రవారం పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇటీవల విడుదలై సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని అందించేందుకు ఈ నెల 23వ తేదీ నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సివిల్స్ ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణులైన సింగరేణి కార్మికుల పిల్లలకు కూడా రూ.లక్ష చొప్పున ఆర్థిక ప్రోత్సాహకం అందించనున్నట్లు వెల్లడించారు. సింగరేణి సామాజిక బాధ్యత నిధులతో గత ఏడాది ప్రారంభించిన ఈ పథకం మంచి ఫలితాన్ని ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో ఈ ఏడాది కూడా మరింత మందికి ప్రోత్సాహం అందించేందుకు దీన్ని కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. గత ఏడాది 140 మంది ప్రిలిమ్స్ పాసైన వారికి సాయం అందించగా.. 20 మంది మెయిన్స్ లోనూ ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని, ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారికి మరో లక్ష రూపాయల సాయం కూడా అందించామని, వారిలో ఏడుగురు సివిల్స్ లో సత్తా చాటారని వివరించారు. ఈ ఏడాది కూడా వీలైనంత ఎక్కువ మంది సివిల్స్ లో విజయం సాధించి రాష్ట్రానికి, దేశానికి సేవ చేస్తారన్న విశ్వాసంతో అర్హులైన తెలంగాణ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. అభ్యర్థులు సింగరేణి వెబ్ సైట్ డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ ఎస్ సీసీఎల్ మైన్స్.కామ్ ను సందర్శించి ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సివిల్స్ మెయిన్స్ పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులకు ఇది ఒక గొప్ప అవకాశమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# చలానే ప్రాణం తీసిందా?

- ఫైన్ కట్టకపోతే జైలుకు పంపుతామని బెదిరించారు
- అందుకే ఆత్మహత్య - పోలీసులకు భార్య ఫిర్యాదు


5

### నిరుపయోగ వస్తువులతో


# జీవశాస్త్రంపై విద్యార్థులకు అవగాహన

- మానవదేహ, ఇతర జీవుల నమూనాల తయారీ
- 41 రకాల జీవశాస్త్ర ప్రదర్శనశాల ఏర్పాటు
- ఉపాధ్యాయుడు ఏ రాంబాబు













**సత్తుపల్లి, నవభూమి, జూన్ 20 :** నిరుపయోగమైన వస్తువులతో జీవశాస్త్రం పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు మానవ నమూనాలు తయారుచేసి ప్రదర్శనశాల ఏర్పాటు చేస్తున్న వేంసూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు ఎ రాంబాబు కృషిని పలువురు అభినందిస్తున్నారు. పరిసరాల్లో లభించే వనరుల ఉపయోగించి బయోలాజికల్ సైన్స్ మ్యూజియంను ( జీవశాస్త్ర ప్రదర్శనశాల) రాంబాబు ఏర్పాటు చేశారు. ఈ మ్యూజియంలో జీవశాస్త్రానికి సంబంధించిన వివిధ రకాలైనటువంటి అంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా విద్యార్థులతో తయారు చేయిస్తున్నారు. ఈ విధంగా చేయడం వలన విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెరుగుతున్నాయి.మన చుట్టూ ఉన్న పరిసరాల్లో లభించే వనరులను ఉపయోగించటం తో పాటు పనికిరాని వస్తువులను జీవ శాస్త్రానికి సంబంధించిన వివిధ రకాలైనటువంటి నమూనాలను తయారు చేసేందుకు ఉపయోగిస్తున్నారు. వీటికి బయోలాజికల్ సైన్స్ మ్యూజియం అని పేరు పెట్టారు. రాంబాబు తయారు చేస్తున్న మానవ దేహాల నమూనాల వివరాలు, ఇతర జీవరాశుల నమూనాల వివరాలు మానవ జీర్ణ వ్యవస్థ, విసర్జక వ్యవస్థ, నెఫ్రా నిర్మాణము, హైడ్రా లో ప్రత్యుత్పత్తి, మానవ శ్వాస వ్యవస్థ, కణ విభజనలోని దశలు,ఆహారపు వల, సీతాకోకచిలుక జీవిత చరిత్ర, పట్టు పురుగు జీవిత చరిత్ర, చర్మ యొక్క 3%ణ% నమూనా,ఉప జిహ్వక పని చేసే విధానం, నాడీ కణం నిర్మాణం, చేపల అక్వేరియం, కప్ప టాడ్ పోల్ లార్వల పరిశీలన ట్యాంక్, అమీబాలో ద్విధా విచ్ఛిత్తి, వివిధ రకాలైన సహజ ధారాలు, మలస్కా వర్గ జీవుల కర్పరాలు, డయాఫ్రమ్ పనిచేసే విధానము, వివిధ రకాలైన వస్త్రాల నమూనాలు, వివిధ పత్రాలతో రూపొందించిన హెర్బేరియం షీట్ లు, ధర్మకోల్ షీట్లతో ప్రోటీన్స్, కార్బోహైడ్రేట్లు, కొవ్వు పదార్థాలు, జీర్ణక్రియలో విడిపోయే విధానం,ఏక దళ ,ద్వి దళ బీజ పత్రాలు, ఏక దళ, ద్విదళ బీజ వేర్లు, పరాగసంపర్కం జరిగే విధానము, వివిధ రకాల పేర్లు కాండం రూపాంతరాలు,డ్రిప్ ఇరిగేషన్ విధానము,సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులు, చాక్ పీస్ ల తో దంత నమూనా, సబ్బు పెట్టే హరిత రేణు నిర్మాణం, పనికిరాని ప్లాస్టిక్ డబ్బాల తో, పిన్ హోల్డర్, పిచ్చుకల కు ఉపయోగపడే నీటి తొట్టి, ఆహారపు తొట్టెలు, సబ్బుతో మైటోకాండ్రియా నిర్మాణము, మురికి నీటిని సహజ పద్ధతిలో శుద్ధి చేసే నమూనా, పనికిరాని బలుపు కొబ్బరి చిప్పలతో బంతి గిన్నె కీలు నమనా, తాటికాయతో ఋషి,పక్షుల ఈకలు, రిబ్బన్లతో డిఎన్ఏ నమూనా, పట్టు పురుగు కకూన్లు, బ్రహ్మజెముడు, నాగజేముడు మొదలైన ఎడారి మొక్కలలో ప్రత్యుత్పత్తి, ముళ్ళ పంది ముళ్ళు, కాగితాన్ని రీసైకిల్ చేసి తయారుచేసిన గిన్నె లు, బోన్సాయ్ మర్రి. మొదలైన 41 రకాల జీవశాస్త్ర నమూనాలను తయారు చేశారు.

జీవశాస్త్ర బోధనభ్యాసన ప్రక్రియలో బోధనోపకరణాలకి చాలా ప్రాధాన్యత ఉంటుందని రాంబాబు అన్నారు. పరిసరాలలో లభించే వస్తువులను ఉపయోగించి విద్యార్థుల సహకారంతో ప్రత్యామ్నాయ బోధనోపకరణాలను రూపొందించానన్నారు. జీవశాస్త్ర బోధనలో విద్యార్థుల్లో ఆసక్తిని కలిగించే విధంగా విద్యా ప్రమాణాలు పెంపొందించే విధంగావీటిని రూపొందించడం జరిగిందన్నారు. వీటితో విద్యార్థుల్లో జీవశాస్త్రం పట్ల ఆసక్తి, అవగాహన పెరుగుతాయన్నరు.

# కేంద్రం పెన్షనర్లను విభజించి పాలించే విధానాలను తిప్పి కొట్టాలి

### 23న పెన్షనర్ల నిరసన



**సత్తుపల్లి, నవభూమి, జూన్ 20 :** పెన్షనర్లను విభజించి పాలించే విధం గా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఈనెల 23న ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం శుక్రవారం పిలుపునిచ్చింది. ఆ సత్తుపల్లి లోని కార్యాలయంలో కేశవరెడ్డి అధ్యక్షతన సమావేశమైంది.కొత్త పెన్షన్ విధానాన్ని బిల్లు రూపంలో పార్లమెంటులో 2025లో ప్రవేశపెట్టిందన్నారు. అది చట్టంగా మారి పెన్షనర్ల ప్రయోజనాలకు నష్టం కలిగిస్తున్నదని సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది.పెన్షనర్లను కొత్త పాతలుగా విభజించి నిర్ణయాలను తీసుకునే అధికారాన్ని కేంద్రం హస్తగతం చేసుకుంటున్నదని వారు విమర్శించారు. ఈ నెల 23న దేశవ్యాప్త నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. కేంద్ర విధానాలను అడ్డుకోక పోతే భవిష్యత్తులో రాష్ట్రప్రభుత్వం కూడా ఇదే విధానాలను అనుసరించే ప్రమాదం ఉన్నదని సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సత్తుపల్లిలో నిర్వహించే కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసన కేంద్ర, రాష్ట ప్రభుత్వాలకు తెలియచేయాలని సమావేశం లో పసల్గొన్న నాయకులు కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సత్తుపల్లి యూనిట్ నాయకులు కేశవరెడ్డి, రామిశెట్టి సుబ్బారావు, కమలకుమారి,అద్దంకి వెంకటరత్నం, సాంబశివరెడ్డి,ఏయస్. ప్రకాశరావు, బోడేపూడి బాబు,బూరుగు దాసు,మధుసూదన రాజు తదితరులు పాల్గొన్నారు.

# కోటి రూపాయల చెక్ అందజేసిన ఎస్పీ రోహిత్ రాజ్



**మణుగూరు జూన్ 20 నవభూమి ప్రతినిధి:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పోలీస్ శాలరీ ప్యాకేజి ప్రమాద భీమా కోటి రూపాయల చెక్కును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ పి రోహిత్ రాజ్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారని ఎస్ బి ఐ బండారి గూడెం బ్రాంచ్ మేనేజర్ ఆర్ వెంకటేశ్వర్లు తెలిపారు. తన్నీరు అనిల్ కుమార్ బండారిగూడెం బ్రాంచ్ లో నవంబర్ 2013 నుండి శాలరీ తీసుకుంటున్నాడని తెలిపారు. పాల్వంచలో పనిచేస్తూ డిసెంబర్ 13, 2024 లో మణుగూరు మండలం తోగ్గుడెం వద్ద ప్రమాదంలో మరణించాడు. నామిని అనిల్ కుమార్ తల్లి తన్నీరు నరసమ్మకు మరియు కుటుంబ సభ్యులకు పోలీస్ శాలరీ ప్యాకేజ్ కోటి రూపాయల చెక్కును అందజేశామన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ ఎం సత్యనారాయణ, సీఎం సేల్స్ రమేష్, కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ సింధు భావన తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాసుపత్రిలో మరోసారి సమ్మె!

**ఖమ్మం–నవభూమి:** ఖమ్మం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో మరోసారి సమ్మె సైరన్ మోగింది. పెండింగ్‌లో ఉన్న నాలుగునెలల వేతనాలు చెల్లించాలని శుక్రవారం 259 మంది కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులు విధులు బహిష్కరించి ఆందోళనబాట పట్టారు. కాంగ్రెస్ సర్కారు తీరుపై కడుపుమండి సీఐటీయూ, టీయూసీఐ కార్మిక సంఘాల మద్దతుతో దవాఖాన ఎదుట ధర్నా చేశారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు ఇటీవలే దాదాపు వారంరోజులపాటు ధర్నాలు చేసిన అనంతరం హైదరాబాద్‌లోని డీఎంఈ కార్యాలయం ముట్టించగా ఇరవై నాలుగు గంటల్లో రెండు నెలల వేతనాలు చెల్లిస్తామనే హామీని గుర్తుచేశారు.

# వైద్య సిబ్బంది సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రామయ్య డిమాండ్




**ఖమ్మం, నవభూమి జూన్ 20:** ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది ఎదుర్కొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేస్తున్న 259 కాంట్రాక్ట్ కార్మికులకు మూడు నెలల నుండి జీతాలు చెల్లించక పోవటాన్ని నిరసిస్తూ గత రెండు రోజుల నుండి శాంతియుతంగా విధులు బహిష్కరించి ఆందోళన చేస్తున్నారు వారికి రావలసిన జీతాలు ఇవ్వకుండా అధికారులు జిల్లాలో ఉన్న మంత్రులు పట్టించుకోకపోవడం వల్ల రోగులందరూ తీవ్ర ఇబ్బందులు పడుతుంటే నిమ్మకి నీరే తిన్నట్లు ఎవరించటాన్ని టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జే ఉపేందర్ ఆరోపించారు, హాస్పటల్ ఆవరణలో నిరసన ర్యాలీ నిర్వహించి హాస్పటల్ నందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా జీ రామయ్య ఉపేందర్ మాట్లాడుతూ ఆకలి ఆకలితో అలమటిస్తూ మూడు నెలల నుండి పనిచేస్తున్న కార్మికుల జీతాల గురించి అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని వారన్నారు ఒకవైపు ఇళ్ల కిరాయి కట్టలేక పిల్లలకు స్కూలు ఫీజులు కట్టలేక వచ్చే జీతాలు రాకపోవటం వల్ల కార్మికులు అనివార్యం వాళ్ళని విధులు బహిష్కరించారు తప్ప మరొకటి కాదు మంత్రుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేదంటే దీనికి పరిష్కారం ఎవరు చూపెడతారని వారు వాపోయారు, కావున జిల్లా కేంద్రంలో ఉన్న మంత్రి గాని ఆర్థిక మంత్రిగాని రెవెన్యూ మంత్రి గారు ఉండి కూడా నిత్యం ఆసుపత్రిలో కార్మికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోకపోవడం ఏమిటని వారి ప్రశ్నించారు, కావున ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు వెంటనే జోక్యం చేసుకొని కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్లో ఉన్న జీతాలను చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నాం లేనియెల్ల జరిగే ఆందోళనకు అధికారులే బాధ్యత వహిస్తారని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమాలు రమణ అంబేద్కర్ విజయమ్మ జగదీష్ సమత అశోకు శ్రీను వెంకటరమణ వెంకటేశ్వర్లు తదితరులు నాయకత్వం వహించారు

## కొత్తగూడెం సింగరేణి ఏరియాలో

# ఘనంగా యోగా దినోత్సవం



**కొత్తగూడెం జూన్ 20 నవభూమి ప్రతినిధి:**అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వము, కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు కోల్ ఇండియా అనుబంధ బొగ్గు సంస్థలలో 14 నుండి శుక్రవారం వరకు కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్లలో యోగా బూట్ క్యాంపు లను నిర్వహించారు. యోగా శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పాల్గొన్నారు. ఏరియా జిఎం మాట్లాడుతూ ఈ యోగా క్యాంప్ నిర్వహణ యొక్క ముఖ్య ఉద్దేశం ఉద్యోగుల ఆరోగ్యపరమైన శ్రేయస్సు దృష్ట్యా రూపొందించబడ్డ ఈ శిక్షణా శిబిరాలు శారీరక, మానసిక ప్రశాంతతకు, ధృఢత్వానికి తోడ్పడుతుందని, సంస్థ ఉద్యోగుల శ్రేయస్సును పెంపొందిస్తూ, ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని కల్పించడమే సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఉద్యోగులందరూ యోగ ప్రాముఖ్యత తెలుసుకొని వారి యొక్క రోజువారి కార్యక్రమాలలో కొంత సమయమును యోగాకు కేటాయించి వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఉద్యోగులకు తెలియజేశారు. యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాక, మానసిక స్థిరత్వాన్ని కలిగించే సాధనం. ఇది ఉద్యోగుల్లో ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంపొందించి, పనితీరును మెరుగుపరుస్తుందని అన్నారు. ముఖ్యంగా 21వ తేదీన శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలో నిర్వహించాలని, ఈ కార్యక్రమానికి ఉద్యోగులందరూ తప్పక హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అలాగే కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయం నందు ఉదయం 08.00 గంటల నుండి యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, కావున జిఎం కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులు, కాంట్రాక్ట్ కార్మికులు ఉదయం 08.00గంటలకు నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమానికి హాజరై అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిఎం తో జిఎం ఆఫీస్ పిట్ సెక్రటరీలు, ఏఐటియుసి యూనియన్ కే.సౌజన్య, ఐఎన్టియుసి యూనియన్ సిహెచ్.సాగర్, పాటు ఎస్ఓటు జిఎం జివి.కోటిరెడ్డి, పద్మావతి ఖని ఏజెంట్ బి.రవీందర్, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) గామలపాటి వెంకట మోహన్ రావు, డీజిఎం(ఐఈడి) ఎన్.యోహాను, వివిధ విభాగాల అధిపతులు టి. సత్యనారాయణ, బి. మాధవ్, డివైపిఎం హరీష్ గోవర్ధన్, సీనియర్ పిఓలు మజ్జి మురళి, ఎండి. మతీన్ హుస్సేన్, అధికారులు రాధా నాగభూషణం, వి.మణి, ఉమామహేశ్వరి, ఉద్యోగులు, అధికారులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధుడు పిల్లలమర్రి వెంకన్నకు

# దశదిన కార్యక్రమం నిర్వహించిన బచ్చోడు గ్రామ ప్రజలు



**తిరుమలాయపాలెం నవభూమి జూన్ 20** వందల ఎకరాల భూమి ఆస్తిపాస్తులు ఉన్న. కొడుకుల బిడ్డలు ఉన్న తల్లిదండ్రులను ఆస్తుల కోసం హత్యలు చేయడం. వృద్ధాశ్రమంలో వదిలివేయటం లాంటి ఈ రోజులలో ఎలాంటి స్వార్థం లేకుండా నిస్వార్ధంగా ఒకనాడు ఉందాతనంగా బ్రతికిన కుటుంబం పిల్లలు మరి ఆగయ్య ది. ఆయనకి నలుగురు కొడుకులు దిక్కులే స్థితిలో మరణించడం జరిగినది. పెద్ద కుమారుడు అయిన పిల్లలు మరి వెంకన్న అనాధగా ఉండటానికి ఇల్లు లేదు తినడానికి తిండి లేకుండా నాయి బ్రాహ్మణ వృత్తి చేస్తూ బచ్చోడు. బచ్చోడు తండా ప్రజలకు నోట్లో నాలుక లాగా అందరికీ తన వృత్తి అయిన మంగళ పని చేస్తూ జీవనం గడిపేవాడు. వెంకన్న మరణించి నా రోజు గ్రామ ప్రజలు అంత ఐక్యంగా ఉండి అంతిమ వీడ్కోలు పాల్గొన్నారు.

వెంకన్న దశదిన కర్మ ప్రజలందరూ చందాల ద్వారా మానవత్వం చాటుకొని వెంకన్న కుమార్తె జంపాల సైదమ్మ మూడు రోజుల క్రితం చనిపోయినది ఆ ఇద్దరి మరణాన్ని జీర్ణించుకోలేని ప్రజలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా బచ్చోడు గ్రామం నుండి ఉపేందర్ కు 5వేల రూపాయలు. 25 కేజీల బియ్యం వితరణ చేయడం జరిగినది. బచ్చోడు గ్రామ ప్రజలు ఒక అనాధకి ఇచ్చిన గౌరవం మర్చిపోలేనిదని వివిధ గ్రామాల ప్రజలు అనుకోవటం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పల్లె మల్లయ్య. తిమ్మిడి హనుమంతరావు. దీకొండ సత్యనారాయణ (మాజీ ఉపసర్పంచ్). జక్కుల యాదగిరి. కోడి ఎలమంచి.బుర్ర శీను. బాలు. దీకొండ శ్రీకాంత్. కుమ్మరి కుంట్ల లాలు. కుమ్మరి కుంట్ల వెంకన్న. రమేష్. నర్సింగా నరసయ్య. అంగిరేకుల మహేష్. పిల్లలమర్రి సైది బాబు. అంగిరేకుల పిచ్చయ్య. దుండి ఉప్పయ్య. నిరంజన్. సాయి బుర్ర కాసిం.పిల్లలమర్రి సత్యనారాయణ. తదితరులు.

## పాల్వంచ సోషల్ వెల్ఫేర్‌లో

# డిగ్రీ అడ్మిషన్‌లకై సంప్రదించండి

### ప్రిన్సిపాల్ డాక్టర్ బోయినా ఝాన్సీ రాణి



**పాల్వంచ టౌన్ జూన్ 20 నవభూమి ప్రతినిధి:**పాల్వంచ లో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కొత్తగూడెం లో 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ లను తీసుకుంటున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బోయినా ఝాన్సీ రాణి తెలిపారు. ఇక్కడ అందుబాటులో ఉన్న గ్రూపులు బిఏ హెచ్ ఈ పి, బికాం కంప్యూటర్ అప్లికేషన్స్, బికాం జనరల్, బిఎస్సీ లో ఎంపిసి, ఎం ఎస్ సి ఎస్, ఎంపిసిఎస్, బిజడ్సీ, ఎంజడ్సీ తదితర కోర్సులలో సీట్లు పొందుటకు కళాశాలను సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థినీలు సంబంధిత సర్టిఫికెట్స్ తీసుకొని ఈనెల 23వ తేదీ లోపు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కళాశాలకు రాగలరని తెలిపారు.

పదవ తరగతి, ఇంటర్ మార్కుల మెమో లు, టీసీ, బోనఫైడ్, కులం, ఆదాయం సర్టిఫికెట్ లు, ఆధార్ కార్డు జీరాక్స్, ఐదు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకుని కళాశాలకు వచ్చి డిగ్రీ లో జాయిన్ కావచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇంతటి గొప్ప అవకాశాన్ని ఇంటర్ పాసైన విద్యార్థినీలు ఉపయోగించుకోవాలని, ఇంకా ఏమైనా వివరాలు తెలుసుకోవాలని అనుకుంటే ఈ సెల్ నెంబర్ లలో సంప్రదించాలని కోరారు. సెల్ నెంబర్ లు 6300356561, 9603697171

## నేడు టియుసిఐ రాష్ట్ర మహాసభలు ప్రారంభం

- నిజామాబాదుకు తరలిన కార్మిక శ్రేణులు
- టియుసిఐ జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్



**సత్తుపల్లి, నవభూమి, జూన్ 20 :** శనివారం నుంచి ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టియుసిఐ) రాష్ట్ర ప్రథమ మహాసభ నిజామాబాదులో ప్రారంభమవుతున్న సందర్భంగా కార్మిక శ్రేణులు శుక్రవారం తరలి వెళ్లారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి జిల్లా టీ యు సి ఐ కోశాధికారి అమర్లపూడి శరత్ కార్మికులకు పిలుపునిస్తూ వచ్చారు. కార్మికులు ఎంతో కష్టపడి తమ ప్రాణాలను లెక్కచేయకుండా సాధించుకున్న చట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికుల పైన ఉందని శరత్ అన్నారు. 44 చట్టాలను, నాలుగు కోడ్స్ గా మార్చాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందన్నారు. కార్మికుల హక్కులను బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. సమాన పనికి సమాన వేతనం అందించడంలో పాలకవర్గాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు సవరించాల్సి ఉంటుందన్నారు. కానీ ప్రభుత్వాలు గత 12 సంవత్సరాల నుంచి కనీస వేతనాల జీవో లు విడుదల చేయకపోవడం అత్యంత దారుణమైన విషయమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఫైనల్ చేసిన ఐదు జీవోలను కూడా నేటికీ చట్టబద్ధత కల్పించలేదన్నారు. ఇది సిగ్గుచేటన్నారు. తక్షణమే వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత శతాబ్ద కాల ఉద్యమాన్ని సమీక్షించుకొని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం కోసం టి యు సి ఐ మొదటి మహాసభ నిజాంబాద్ లో నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఎస్సైగా పదోన్నతులు.. అభినందించిన సీపీ



**ఖమ్మం, క్రైం, నవభూమి, జూన్ 20:** ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లోని పలు పోలీస్ స్టేషన్లలో వివిధ హెూదాలలో భాధ్యతలు నిర్వహించి... అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్సై) గా భాధ్యతలు నిర్వహిస్తూ (ఎస్సై) సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీ పై వెళ్తున్న యం. సూర్యనారాయణ, యం.కమలాస్ బేగ్ , విఆర్ రాఘవయ్య ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## 22న జమలాపురంలో భజన బృందాల ఆత్మీయ సమ్మేళనం

**ఎర్రుపాలెం,నవభూమి,జూన్ 20:** ఈనెల 22వ తేదీ ఆదివారం మండలపరిధిలోని జమలాపురం గ్రామంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భజన బృందాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు రాజశేఖర్ తెలిపారు. అన్ని గ్రామాల భజన బృందాలు,అన్ని గ్రామాల ఆలయ పూజారులు,హిందూ బంధువులు,హిందూ అనుబంధ సంఘాల వారు అధికసంఖ్యలో పాల్గొని ఈ కార్య క్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా విశ్వహిందూ పరిషత్ ఎర్రుపాలెం మండల కమిటీ కోరింది.



# దళితులపై అగ్రవర్ణాల మూకుమ్మడిదాడి దుర్మార్గపు చర్య




**ఖమ్మం, నవభూమి జూన్ 20 :** దళితులపై అగ్రవర్ణాల మూకుమ్మడిదాడి దుర్మార్గచర్య అని, దాడిచేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని మాదిగహక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, మాదిగ జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టె గురుమూర్తి డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్క్లబ్లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కామెపల్లి మండలం పింజరమడుగు గ్రామంలో మాదిగ కులానికి చెందిన పేదలైన చిప్పలపల్లి అచ్చయ్య, పిచ్చయ్య అన్నదమ్ములకు 12.30ఎకరాల ఇనాం భూమిని ఇచ్చారు. అందులో కొంత భూమి అమ్ముకోవడం, కొంత ఆక్రమణకు గురికావడం జరిగిందని వారు ఆరోపించారు. అందులో చిప్పలపల్లి శ్రీనివాసరావు తన తండ్రికి ఇచ్చిన 34 కుంటల భూమిని జూన్ 14న ఉదయం 10గంటల సమయంలో బాగుచేసుకుంటుండగా మాదిగోడా మా భూముల పక్కన నీకు భూమి ఎక్కడుందిరా అంటూ పేరుతో నానా భూతులు తిడుతూ.. కులం తక్కువ నా కొడుకుల్లారా అంటూ అగ్రకులానికి చెందిన దమ్మాలపాటి సత్యం, దమ్మాలపాటి అచ్చయ్య, దమ్మాలపాటి చిన్న వెంకన్న, గుజ్జలపుడి రాంబాబు, పంతంగి శ్రీను, వంకాయలపాటి సత్తమయ్య, శివరాత్రి రామారావు, పంతంగి పార్వతి లు చిప్పలపల్లి శ్రీనివాసరావుపై గడ్డపార, కర్రలతో దాడిచేసి కాలు ఇరగ్గొట్టారన్నారు. శ్రీనివాసరావు భయంతో ఇతరుల సాయంలో స్థానిక కామేపల్లి పోలీస్ స్టేషన్లో మధ్యాహ్నం ఫిర్యాదుచేసిన పట్టించుకోలేదన్నారు. సాయంత్రం 6గంటల సమయంలో శ్రీనివాసరావు తమ్ముడు ఆటో డ్రైవర్ చిప్పలపల్లి ఆనందరావును కొట్టారు. మరలా ఫిర్యాదుచేసిన పోలీసులు పట్టించుకోలేదన్నారు. మరుసటి రోజు జూన్ 15న మా వాళ్ళను ఎందుకు కొట్టారని అడిగినందుకు రేణుక, లక్ష్మి, ఈశ్వరమ్మ లను కూడా విచక్షణారహితంగా కర్రలతో మూకుమ్మడిగా దాడిచేస్తూ నానాబూతులు తిట్టుకుంటూ కొట్టారని బాధితులు ఆవేదనను వ్యక్తంచేశారు. జిల్లా అధికారులు విచారణచేసి దాడిచేసి గాయపరిచిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో ఎస్సీ ఉపకులాల జేఏసి తెలంగాణ అధ్యక్షులు గవరవరపు డేవిడ్ రాజు, దండోరా జిల్లా అధ్యక్షులు దుప్పెల్లి శ్రీను, ఆర్పిఐ పార్టీ రాష్ట్ర నాయకులు నకిరికంటి సంజీవరావు, పరిశాల వెంకన్న, కొండ వెంకన్న, చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇటికల లత, బాధితులు పాల్గొన్నారు.

# త్వరలోనే ఎన్పిడిసిఎల్ ఉద్యోగుల, కార్మికుల సమస్యలకు పరిష్కారం

- హామీ ఇచ్చిన ఎన్పిడిసిఎల్ సిఎండి
- వివరాలు తెలిపిన టిఆర్వికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్



**పాల్వంచ జూన్ 20 నవభూమి ప్రతినిది:** ఎన్పిడిసిఎల్ లో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికులు, ఆర్టిజన్స్, బిల్ కలెక్టర్లు గత కొంత కాలంగా ఎదురుకుంటున్న సమస్య లకు త్వర లోనే పరిస్కారం లభించునున్నట్లు, ఈ మేరకు తమకు ఎన్పిడిసిఎల్ సిఎం డి నుండి హామీ లభించినట్లు టిఆర్వికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హనుమకొండ లోని విద్యుత్ భవన్ లో శుక్రవారం ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డిని తమ సంఘ పక్షాన కలిసి, ఎన్పిడిసిఎల్ పరిధి లోని విద్యుత్ ఉద్యోగుల, ఆర్టిజన్స్, బిల్ కలెక్టర్స్, సెక్యూరిటీ గార్డ్స్ ఎదురుకుంటున్న అనేక సమస్యల పై కులం కుశంగా చర్చించడం జరిగిందన్నారు. .ఈ సందర్భంగా సీఎండీ స్పందిస్తూ ఆర్టిజన్స్ గ్రేడ్ చేంజ్ ఈ నెలలో చేపడతామని, ఉద్యోగులకు, ఆర్టిజన్స్ కు, పెన్షనర్స్ కు రావలసిన డి ఏ, డి ఆర్ ను ఈ నెలలో విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అంతే కాకుండ కంపెనీ పరిధిలో జనరల్ ట్రాన్సుర్స్ ను జూలై మాసంలో చేపడతామని, జెఎల్ఎం నియామకం కొరకు అతి త్వరలో నోటిఫికేషన్ ఇస్తామని, సబ్ స్టేషన్ లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయుటకు ప్రత్యేక నియామకాలు చేపడతామని సిఎండి వరుణ్ రెడ్డి హామీ ఇవ్వటం జరిగిందన్నారు. దాంతో పాటు డిచ్ పల్లి డివిజన్ పరిధిలో బై ఫర్కేషన్ వల్ల రివర్షన్ అయిన ఓ అండ్ ఎం కార్మికులకు ఎటువంటి అన్యాయం జరగకుండా చూస్తామని, బిల్ కలెక్టర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కు వేతనాలు పెంచుతామని తెలిపినట్లు రమేష్ వివరించారు. సిఎండి కలిసిన వారిలో టిఆర్వికెఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కోడూరి ప్రకాష్ , రాష్ట్ర అధ్యక్షులు కేవీ జాన్సన్, రాష్ట్ర సీనియర్ అదనపు ప్రధాన కార్యదర్శి పూదరి గోపాలరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేంద్ర పాల్ , ఎన్పీడీసీల్ కంపెనీ అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ అబ్దుల్ అజీజ్, బండారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా రాష్ట్ర నాయకులను వరంగల్ సిటీ బ్రాంచ్ నాయకులు, మహిళా సోదరీమణులు మర్యాదపూర్వకంగా కలసినట్లు ఆయన తెలిపారు.

# భూ అక్రమార్కులకు పట్టాలు ఇవ్వొద్దు

## తెలంగాణ రైతు కూలీ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి పున్నంచంద్





**పాల్వంచ జూన్ 20 నవభూమి ప్రతినిది:** పాల్వంచ మండల పరిధి లోని పాండురంగాపురం రెవిన్యూ సర్వే నెంబర్ 126/151, 126/152, 126/162, 126/11 భూముల్లో కొందరు భూ అక్రమార్కులు భూ భారతిలో పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్నారని వాటిని తిరస్కరించి, వాస్తవ సాగుదారులైన పేద ప్రజల కు పట్టాలు ఇవ్వాలని తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి డి పున్నం చంద్ డిమాండ్ చేశారు. శుక్రవారం పాల్వంచ మండల%శీ% పాండురంగాపురం రెవిన్యూ సర్వేనెంబర్ 126 లో అక్రమార్కులకు పట్టాలు ఇవ్వొద్దని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాహసిల్దార్ దార ప్రసాద్ కు అందచేశారు. దీంతో స్పందించిన తాహసిల్దార్ అట్టి భూములను పరిశీలిస్తామని, అప్పటి వరకు పట్టాలు జారీ చేయమని హామీ ఇచ్చినట్టు పున్నం చంద్ తెలిపారు. ఈ ధర్నా ను ఉద్దేశించి పున్నం చందు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా 167 మంది పేదలు ఆదివాసీలు చెట్లు, తుప్పలతో కూడి ఉన్న రెవిన్యూ భూమిని చదును చేసి సాగు చేస్తున్నారని తెలిపారు. ఆ భూమి పై కన్నేసిన అక్రమార్కులు సాగుదారులకు సంబంధం లేకుండా డబ్బు, రాజకీయ పలుకుబడిని ఉపయోగించి, రికార్డుల్లో నమోదు చేయించుకునేందుకు అనేక కుట్రలు చేస్తూన్నారని, ఇప్పుడు కూడా భూభారతిలో దరఖాస్తు చేసుకున్నారని ఆయన పేర్కొన్న నారు. సర్వే నెంబర్ల లోని అక్రమార్కుల దరఖాస్తులను తిరస్కరించి పేదలు ఆదివాసీలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు, ఆదివాసీలకు అన్యాయం జరిగితే పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతుకూలి సంఘం జిల్లా నాయకులు కుంజ వెంకటేశ్వర్లు, సోందే గోపమ్మ, కుంజ సోమక్క, తోలే%శీ% మమత, గౌతమి, వర్స దనమ్మ, డి పూజిత, నైనారపు నరసింహారావు, రాంబాబు, కారం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో మిర్చి మార్కెట్‌ను ఏర్పాటు చేయాలి: మాదినేని



**తల్లాడ, నవభూమి, జూన్ 20:** తల్లాడ స్థానిక సిపిఎం ఆఫీసులో పార్టీ మండల కమిటీ సమావేశం నల్లమోతు మోహన్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రమేష్ మాట్లాడుతూ తల్లాడ పరిసర ప్రాంతాల్లో మిర్చి పండించిన రైతులు మిర్చి ధర తక్కువగా ఉండటంతో తల్లాడ పరిసర ప్రాంతాల్లో ఉన్న శీతల గిడ్డంగులలో విలువ చేసుకుంటున్నారు పంటల సాగుకు పెట్టుబడి అవసరాల కోసం అమ్ముకోవడానికి 15 కిలోమీటర్ దూరంలో ఉన్న వైరా మార్కెట్ వద్ద కొనుగోలు ఏర్పాటు చేయడం వలన ఇక్కడి నుండి మిరప బస్తాలను తీసుకువెళ్లాలంటే ఖర్చుతో కూడుకున్నది సరైన ధర వచ్చిన ఆరోజు అమ్ముకోవడానికి రైతులకు సౌకర్యంగా లేక తలాల్లో పత్తి మార్కెట్ తరహాలోనే సబ్ మార్కెట్ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ సమావేశంలో పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి. మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, శీలం పకీరమ్మ, చల్లా నాగేశ్వరరావు, మన్నేపల్లి రామారావు, సత్తెనపల్లి నరేష్, షేక్ మస్తాన్, రాజబోయిన సైదులు, షేక్ నన్నే సాహెబ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డాక్టర్ బిందుపల్లవి మూడేళ్ల వైద్య సేవల ప్రగతి

## అభినందిస్తున్న వైద్య జగతి



**కొత్తగూడెం జూన్ 20 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెంలో బిందుపల్లవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించి మూడేళ్లు ప్రముఖ ప్రసూతి, సంతాన సాఫల్య వైద్యురాలు డాక్టర్ బిందుపల్లవి సారధ్యంలో విజయవంతంగా మూడేళు ్లగా, నిర్విరామ వైద్య సేవలు కొనసాగిస్తున్నారు. సేవే లక్ష్యంగా,ఉచిత ఓపి, ఖరీదైన క్లిష్టమైన ఆపరేషన్లు 17 వేలకే,హెల్త్ క్యాంపులు, ఖరీదైన సంతాన సాఫల్య చికిత్స అత్యంత తక్కువకు చేస్తూ సంతాన సాఫల్యంలో ను మంచి సక్సెస్ రేటు సాధించారు డాక్టర్ బిందుపల్లవి. ప్రజల మన్ననలు పొందుతున్నారు. 2 వేల కు పైగా ఆపరేషన్లు, 200 సంతాన సాఫల్యాలు, నొప్పి లేకుండా కాన్పులు చేశారు. గతంలో రామవరం మాత శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమె కరోనాలో సేవలకు ప్రశంసలు అందుకున్నారు. డాక్టర్ బిందుపల్లవి సాధారణ కాన్పులకు ప్రాధాన్యత ఇస్తున్నారు.

# రాష్ట్ర యువజన కాంగ్రెస్ నేతను కలసిన మండల నేతలు



**జూలురుపాడు, జూన్ 20 (నవ భూమి ప్రతినిధి):** యువజన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటి ప్రధాన కార్యదర్శి దీపక్ కుమార్ ను మండల యూత్ కాంగ్రెస్ కమిటి అధ్యక్ష,ఉపాధ్యక్షులు కంచర్ల హరీష్, జిడుగు రాఘవ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. శుక్రవారం ఖమ్మంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవ రెడ్డి భవన్ లో జరిగిన జిల్లా యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి విచ్చేసిన సందర్భంలో కలుసుకొని అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన లో జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని యూత్ కాంగ్రెస్ ను బలపరచి స్థానిక సంస్థల ఎన్నికల్లో అఖండ మెజారిటీ సాధించేలా కృషి చేయాలని దీపక్ కుమార్ సూచించారు.

### ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన

# ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**సుమారు 400 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ**





**బూర్గంపాడు జూన్ 20 నవభూమి:** పేదవారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఇందిరమ్మ ఇంటి పథకం సంబంధించిన పట్టా పంపిణీ కార్యక్రమం బూర్గంపాడు మండలం తాళ్లగుమ్మురు సత్యనారాయణ స్వామి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఎమ్మెల్యే పాయం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు పార్టీ నేతలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. లబ్ధిదారులకు ఆయన చేతి మీదగా పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సొంతింటి కల నెరవేరుతుందని, రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఇందిరమ్మ ఇల్లు కు సంబంధించి తమ ఎకౌంట్లో డైరెక్ట్ గా డబ్బులు లక్ష రూపాయలు పడుతున్నట్లు వేదిక మీద తెలియజేశారు .కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి ఎమ్మెల్యేకు మంత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని పేదవారికి ఎన్నో సంవత్సరాలుగా కలగా మిగిలిన సొంతిటికలను ప్రభుత్వం నెరవేరుస్తుందని అధికారులు చక్కగా పనిచేస్తున్నారని ఎవరికైనా ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉంటే ఎమ్మార్వో ని గాని ఎంపీడీవోని గాని కలవ వచ్చోని అలాగే రేషన్ కార్డులు గాని ఇతర వివిద పథకాలు కైనా సంబంధించిన వివరాలు అధికారులను అడిగి తెలుసుకోవచ్చని, అందరికీ రాబోయే రోజుల్లో ప్రభుత్వ పథకాలు అందేటట్లు చూస్తానని తాను తన వంతు కృషి చేస్తానని ఈ యొక్క నియోజకవర్గ ప్రజలందరికీ సేవ చేస్తానని ముఖ్యమంత్రికి మంత్రులకు ఆయన తరపున పినపాక నియోజకవర్గం తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో ఉన్న 17 గ్రామపంచాయతీలకి సంబంధించిన లబ్ధిదారులు, తాసిల్దార్ శిరీష ఎంపీడీవో జమలారెడ్డి తదితర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కొల్లి ఫౌండేషన్ సేవలను ప్రశంసించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**కొత్తగూడెం జూన్ 20 నవభూమి ప్రతినిధి:**ప్రజా భవన్‌లో కొల్లి ఫౌండేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి కల్పన చౌదరి శుక్రవారం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు సేవా కార్యక్రమాల గురించి వివరించారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, మహిళ సాధికారత వంటి అవసరమైన రంగాల్లో కొల్లి ఫౌండేషన్ చేస్తున్న కృషిని డిప్యూటీ సీఎం అభినందించారు. ఇవి సమాజ మార్పుకు దోహదపడే సేవా కార్యక్రమాలు. మీరు చేస్తున్న సేవా కృషికి ప్రభుత్వం తరఫున భవిష్యత్తులో తప్పక సహకారం అందుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఫౌండేషన్ సభ్యులు, పలువురు కార్యకర్తలు కూడా హాజరయ్యారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి కోటి రూపాయల చెక్కు

### అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం జూన్ 20 నవభూమి ప్రతినిధి:**ఇటీవల రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ కానిస్టేబుల్ టి.అనిల్ కుమార్ కుటుంబానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ద్వారా వచ్చిన కోటి రూపాయల చెక్కును జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. పోలీస్ శాలరీ ప్యాకేజీ అకౌంట్ ద్వారా యూనిఫాం సర్వీస్ కష్టమర్ల సంక్షేమానికి స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా వారు ప్రవేశపెట్టిన స్కీం ద్వారా వచ్చిన నగదును అనిల్ కుమార్ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఐ రీజినల్ మేనేజర్ ఎం.సత్యనారాయణ, చీఫ్ మేనేజర్ ఆంజనేయ రమేష్ మరియు బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు సమక్షంలో ఎస్పీ గారి చేతుల మీదుగా ఈ చెక్కును అందజేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశానికి సేవ చేస్తున్న ధైర్యవంతులైన సిబ్బందికి మరియు వారి కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన ఈ స్కీం పోలీస్ శాఖలోని ప్రతి ఉద్యోగికి చాలా ప్రయోజనకరమని ఈ సందర్భంగా ఎస్బి ఐ బ్యాంకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు.

# నేడు భీమవరంలో ఎన్టీఆర్ విగ్రహా ఆవిష్కరణ



**ఎర్రుపాలెం,నవభూమి,జూన్ 20:** మండల పరిధిలోని భీమవరం గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగు ప్రజల ఆశాజ్యోతి,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరితారక రామారావు విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం నేడు శని వారంఅంగరంగ వైభవంగానిర్వహిస్తున్నట్లు మండలతెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దోమందలసామేలుతెలిపారు.పార్టీ జాతీ య ప్రధాన కార్యదర్శి,పొలిట్ బ్యూరో సభ్యులు,మాజీ రాష్ట్ర అధ్యక్షులు బక్కని నరసింహులు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,టీటీడీ డైరెక్టర్ నన్నూరి నర్సిరెడ్డి,ఖమ్మం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికికూరపాటి వెంకటేశ్వర్లు, కనగాల సాంబశివరావు,కాపాకృష్ణ మోహ న్,చెరుకూరి రాజేశ్వరరావు,కేతినేని హరీష్ తదితర నాయకులు హాజరు కానున్నారని,నందమూరి అభిమానులు, తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు, పార్టీ సానుభూతిపరులు అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆహ్వాన కమిటీ చైర్మన్ వంకాయలపాటి జగన్ కోరారు.

# చలానే ప్రాణం తీసిందా?

**ఫైన్ కట్టకపోతే జైలుకు పంపుతామని బెదిరించారు**
**అందుకే ఆత్మహత్య - పోలీసులకు భార్య ఫిర్యాదు**



**కొత్తగూడెం జూన్ 20 నవభూమి ప్రతినిధి:** వాహనాలకు పోలీసులు విధించే చలానా యువకుడి నిండు ప్రాణం తీసిందా ద్విచక్ర వాహనంపై విధించిన చలాన్లు ఈరోజు చెల్లించకపోతే జైలుకు పంపుతామంటూ పోలీసులు తనని బెదిరిస్తున్నారంటూ తనకు చెప్పాడని, ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం చెందిన ఇరుకు గోపి (25) భార్య కీర్తి పోలీసులకు ఫిర్యాదు చెసింది. వివరాలు ఇలా ఉన్నాయి.కీర్తి చదివే నర్సింగ్ కాలేజీలో ఆమెను దింపి కొత్తగూడెం, బర్లీ ఫిట్ లో అద్దెకు ఉండే ఇంటికి వెళ్లి, ఇరుకు గోపి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇరుకు కీర్తి ఇచ్చిన ఫిర్యాదులో అంశాలు ఇలా ఉన్నాయి. తనకు పరీక్ష ఉండడంతో తన భర్త వదిలి వెళ్లాడని, తాను కాలేజీ నుండి తిరిగి మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఇంటికి వెళ్లి చూడగా తన భర్త చనిపోయినట్టు తన ఇంటి యజమాని చెప్పాడని, లోనికి వెళ్లి చూడగా మెడకు చున్నీతో ఉరి వేసుకున్నట్టుగా నాలుక బయటికి వచ్చి కనిపించిందని వివరించింది. గత ఏడాది తాను గోపిని ప్రేమ వివాహం చేసుకున్నానని, కొత్తగూడెంలో ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో సీటు రావడంతో కొత్తగూడెం వచ్చి బర్లీ ఫీట్ లో అద్దె కుంటున్నామని, నాలుగు రోజులుగా తన భర్తకు పోలీసుల నుండి ఫోన్లు రావడం, తన భర్త టెన్షన్ పడటం, ఏమిటని తాను అడిగితే తన బైక్ పై పోలీసులు పట్టుకున్నారని, ఫైన్ కట్టకపోతే తనను జైలుకు పంపుతామంటున్నారని తెలిపింది. భర్త మృతి విషయం తెలుసుకొని అత్తమామలు వచ్చారని తెలిపింది. శుక్రవారం ఉదయం 10 గంటలకు తన భర్త తల్లికి ఫోన్ చేసి తన బండి ఫైన్ కట్టకపోతే ఈరోజు తనని జైలుకు పంపుతారని, భయం వేస్తుందని, ఏడ్చుకుంటూ మధ్యాహ్నా వరకు డబ్బులు తీసుకొని రావాలని చెప్పాడని తన అత్త నాగలక్ష్మి చెప్పినట్టు కీర్తి పేర్కొన్నది. శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల నుండి పది గంటల వరకు పోలీసులమని మాట్లాడినట్టుగా తన భర్త ఫోన్ లో ఉన్నదని, కావున తన భర్తకు కుటుంబ, ఆర్థిక సమస్యలు ఏమీ లేవని తాము ఇరువురం మంచిగానే జీవిస్తున్నామని, ఫైన్ కట్టకపోతే జైలుకు పంపుతామని భయంతో తన భర్త ఉరివేసుకొని చనిపోయాడని, చట్టరీత్యా చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఆమె 1 టౌన్ పోలీసులు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నది. కాగా 174 సెక్షన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని 1 టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తెలిపారు.

## పలువురిని పరామర్శించిన ఎంపి రఘు రామారెడ్డి





**కొత్తగూడెం జూన్ 20 నవభూమి ప్రతినిధి:** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రైటర్ బస్తి గొల్లగూడెం కి చెందిన కాంగ్రెస్ కార్యకర్త అఫ్జల్ పాషా కుటుంబాన్ని, ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి శుక్రవారం పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అఫ్జల్ పాషా కుటుంబానికి ప్రఘాడ సానుభూతి తెలిపారు. చిన్న వయసులో ఆయన మృతి చెందడం బాధాకరం, కుటుంబానికి తీరని లోటు అన్నారు. గౌతంపూర్లో గోల్కొండ శంకర్ మాతృమూర్తి గోల్కొండ లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో పాటుగా మోజెస్, గురువులు, సురేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

### ప్రకృతి ప్రేమికుడు వేల్పుల బోస్

# యోగాసనాల్లో భేష్

- వృత్తి మోటర్ మెకానిక్ ప్రవృత్తి యోగ మాస్టర్
- ప్రకృతి పరిరక్షణ,ఆరోగ్య సంరక్షణ కోసం స్వచ్ఛంద సేవలు
- మండలంలో అన్నివర్గాల ప్రజలలో ప్రత్యేక గుర్తింపు
- ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా

**నవ భూమి ప్రత్యేక కథనం**







మోదుగు ఆదమ్/నవ భూమి/జూలురుపాడు

ప్రాచీన భారతీయ విజ్ఞానం మానవాళికి అందించిన అపురూప కానుక యోగ. యుగాలు మారినా తరాలు కదిలిన మానవ ఆరోగ్య సంరక్షణలో వరం లా నిలిచింది యోగ. ఐదువేల ఏళ్ళ క్రితం భారత్ ఆచరించిన మహా యోగ నేడు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించింది.దశాబ్ద కాలం క్రితం జూన్ 21వ తేదిని ఐక్యరాజ్య సమితి ప్రపంచ యోగ దినోత్సవంగా ప్రకటించింది. యోగం అంటే యోగ్యతను కలిగించేది.వ్యక్తులలో సుగుణాలను వికసింపజేసేది. ఇంద్రియాలను వశపరచుకుని చిత్తాన్ని పరిశుద్ధం చేసేది. సాధనాపూర్వకంగా మానసిక శక్తులను ఏకీకృతం చేసి,చిత్తశుద్ధితో లక్ష్య సిద్ధిపై దృష్టిని కేంద్రీకరించడమే యోగం.ఆహార,విహారాలలో క్రమశిక్షణాయుతమైన జీవన సరళిని అవలంబించడమే యోగసాధన పరమార్థం. నిరంతర చైతన్య స్ఫూర్తితో,ఎవరిని వారే ఉద్ధరించుకోవాలనే ఆత్మ వివేచనతో మసలుకోవడానికి యోగా మనకు దారిదీపమై నిలుస్తుంది. ఆనందమయమైన జీవన మాధుర్యాన్ని ఆస్వాదించడానికి యోగ సాధన అత్యుత్తమంగా ఉపకరిస్తుంది అనుటలో ఎంత మాత్రం సందేహం లేదు.మానవ జీవితం నేడు జెట్ స్పీడ్ తో పరుగులు పెడుతుంది. ఇల్లు,పని ప్రదేశం కుటుంబంతో పాటు అర చేతిలో వైకుంఠాన్ని చూపే మొబైల్ ఫోన్ మాయలో పడి యాంత్రికంగా మారిపోయింది.

శారీరక శ్రమలేక అలసి సొలసిన మానవ జీవితాలు రోగాల బారిన పడి ఆసుపత్రుల పాలై ఆర్థికంగా,మానసికంగా కుంగి పోతున్నాయి. అకాల వృద్ధాప్యం ప్రాప్తిస్తోంది. నవ యువకులు సైతం నిస్సారమైన జీవనాన్ని సాగిస్తున్నారు. అటువంటి సందర్భంలో ఆరోగ్య పరి రక్షణ పై అవగాహన కల్పిస్తూ కారు చీకటిలో కాంతి రేఖలా వాహనాలకు వెలుగులు నింపుతూ అదే సందర్భంలో మానవ జీవితాలలో ఆరోగ్య సిరులు నింపుతున్నాడు హ్యూమన్ మెకానిక్.అతడే మండల కేంద్రానికి చెందిన వెహికిల్ మెకానిక్ వేల్పుల బోస్.

ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఆయన ప్రకృతి,ఆరోగ్య కార్యక్రమాల పై స్వచ్ఛందంగా చేస్తున్న కార్యక్రమాల పై నవ భూమి ప్రత్యేక కథనం.చిన్ననాటి నుంచి ఏది చేసిన క్రమ శిక్షణ,నిబద్ధత తో చేస్తుంటారు.ఎటువంటి శిక్షణ లేకుండా తన మేనమామ సంగీతరావు వద్ద బ్యాటరీ,లైటింగ్ కు సంబంధించిన పనిని చిత్తశుద్ధి తో నేర్చుకొని జూలురుపాడు మండల కేంద్రంలో స్థిరపడ్డాడు.మండల కేంద్రంలో ప్రధాన రహదారిలో బ్యాటరీ షాప్ నిర్వహణతో పాటు వాహనాలకు లైటింగ్ రిపేర్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. మండల వ్యాప్తంగా అన్ని రకాల వాహనాలు కలిగిన ప్రజలకు సుపరిచితుడు.ప్రకృతి పరిరక్షణ,ఆరోగ్య సంరక్షణలో తన వంతు కృషి చేయుటలో ముందు వరుసలో ఉంటారు.ఉదయం 5 గంటలకు నిద్రలేచి యోగ కిట్ తగిలించుకొని ప్రత్యేక డ్రెస్ కోడ్ తో ఉదయపు నడకకు తనతో పాటు అనేక మందిని తీసుకెళుతుంటారు.ఆరోగ్య జీవన యాత్ర పేరుతో సామాజిక మాధ్యమంలో గ్రూప్ ఏర్పాటు చేసి వ్యాయామంలో మెళకువలు నేర్పుతూ మేలైన ఆహార పద్దతులు ప్రతి రోజూ వివరిస్తుంటారు. యోగాసనాలను వేస్తూ తోటి వారికి శిక్షణ ఇస్తారు.వారిలో మెరుగైన ప్రతిభ కనబరచిన వారికి అప్పుడప్పుడు ప్రోత్సాహకంగా డ్రై ఫ్రూట్స్,ఇతర బహుమతులు అందిస్తుంటారు.

వందలాది మంది తన వినియోగ దారులకు వ్యాయామం, యోగ,ధ్యానం,నడక వలన ఆరోగ్యానికి కలిగే మేలు గురించి వివరిస్తుంటారు.ప్రత్యేక సందర్భాలలో వారాంతంలో యోగపై మోటివేషన్ చేస్తూ ప్రకృతిలో భోజన కార్యక్రమాలు సైతం ఏర్పాటు చేస్తూ ఉత్సాహ పరుస్తుంటారు.ఆరోగ్య సంబంధిత ర్యాలీ లో పాల్గొంటూ ఇతరులను భాగస్వామ్యం చేస్తూ ఆరోగ్య సంరక్షణ పై అవగాహన కల్పిస్తుంటారు.మొక్కలు నాటడం, సంరక్షించడం ఆయన హాబీ.ప్రకృతిలో జీవించటం తనకు ఇష్టమైన పని.తన గృహంలో జరిగిన ఒక వేడుకలో 500 పై చిలుకు మొక్కలను బహూకరించి ప్రత్యేకత చాటుకున్నారు.ఇటీవల ఆరోగ్య జీవన యాత్ర సభ్యుల తో కలసి పద్మశ్రీ వనజీవి రామయ్య కు ఘన నివాళి కార్యక్రమం ఏర్పాటు చేశారు.స్థానిక ఆయుష్ ఆసుపత్రి లో గ్రూప్ సభ్యులతో కలిసి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. తనతో పాటు అనేక వర్గాల ప్రజలను వ్యాపారులు,ఉద్యోగులు,చేతివృత్తి పనివారు,యువకులను కలుపుకొని ప్రతి రోజు ప్రభాత వేళ సుమారు రెండు గంటల పాటు ప్రకృతిలో జీవన యానం చేస్తూ పలువురికి ఆదర్శంగా ఉంటున్న వేల్పుల బోస్ కు ఉన్నత విద్య లేకున్నా విద్యా ప్రాముఖ్యతను తన కుమారుడు,కుమార్తెకు వివరిస్తూ ప్రోత్సహిస్తున్నారు.ప్రకృతి పరిరక్షణ,ఆరోగ్య సంరక్షణ విషయాలలో ఆయన చేస్తున్న కృషి తో పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. అనేక మంది ఆయనను అనుసరిస్తూ ఆరోగ్యం పై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటూ ఆయన మార్గదర్శనం ను అభినందిస్తున్నారు.ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా వేల్పుల బోస్ చేస్తున్న కృషిని అభినందిస్తూ,మరింత మంది వ్యక్తులకు ఆరోగ్య సంరక్షణ లో తోడుగా నిలవాలని, ఆరోగ్యాభిలాషులకు,ఆరోగ్య జీవన యాత్ర సభ్యులకు ఆరోగ్య సంరక్షణ కు వ్యక్తిగతంగా కృషి చేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికి నవభూమి తరుపున అభినందనలు శుభాకాంక్షలు.

## గార్ల పెద్ద చెరువు శిఖం భూమికి హద్దులు ఏర్పాటు చేయాలని ధర్నా




**గార్ల, నవభూమి, జూన్ 20:** కబ్జా కు గురైన గార్ల పెద్ద చెరువు శిఖం భూమికి హద్దులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం గార్ల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నా నుద్దేశించి సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్ద చెరువు లో 766 సర్వే నెంబర్ లోని శిఖం భూమిని కొందరు ఆక్రమించుకొని తప్పుడు పట్టాలు చేయించుకొని యథేచ్ఛగా అనుభవిస్తున్నారని, దీంతో చెరువు లో నీరు నిల్వ కుండా వెళ్ళిపోతుందన్నారు. కొందరు ఆక్రమణదారులు బావులు, బోర్లు వేసుకొని విద్యుత్ మోటార్లు అమర్చి చెరువు నీటిని పొలాలకు తరలిస్తున్నారని వారు పేర్కొన్నారు.నీటి పారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు పూర్తి స్థాయిలో సర్వే జరిపి కబ్జా భూమిని స్వాధీనం చేసుకొని హద్దులు నిర్ణయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ మండల కార్యదర్శులు అలవాల సత్యవతి, జంపాల వెంకన్న, వెంకటేశ్వర్లు, నాగమణి, ఎల్లయ్య, లోకేశ్వరరావు, రామకృష్ణ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించండి

### అధికారులకు విజ్ఞప్తి చేస్తున్న లకావత్ గిరిబాబు



**జూలురుపాడు, జూన్ 20 (నవ భూమి ప్రతినిధి):** ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు గైకొనాలని భారత రాష్ట్ర సమితి(బి ఆర్ ఎస్) పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, వైరా నియోజక వర్గ ముఖ్య నాయకులు లకావత్ గిరిబాబు అధికారులకు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం మండల పరిధిలోని మాచినేనిపేటతండా గ్రామ పంచాయతీలో జరిగిన రెవెన్యూ సదస్సులో కార్య క్రమ ఇంచార్జ్ డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు కు వినతిపత్రాన్ని అందజేశారు.భూభారతి చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పై సమగ్ర విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని కోరారు.అనేక మందికి భూమి ఉన్నప్పటికీ పట్టాదారు పాసు పుస్తకాలు లేవని దాని వలన రైతు భరోసా పొందలేకున్నారని,భూమి విస్తీర్ణంలో హెచ్చు తగ్గులు వంటి సమస్యలను సర్వే వెంటనే పాసు పుస్తకాలు మంజూరు చేయాలని అన్నారు.ముఖ్యంగా విద్యా సంవత్సరం మొదలైందని విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం కుల,ఆదాయం,నివాస ధ్రువీకరణ పత్రాలు వెంటనే జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## గిరిజన మహిళలపై అటవీ అధికారుల దాడి

**బూర్గంపహాడ్-నవభూమి:** పోడు సాగుదారులకు చెందిన భూముల్లోకి అటవీ శాఖ అధికారులు వెళ్లడంతో గిరిజన మహిళలు, అటవీ అధికారుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో అధికారులు గిరిజన మహిళలపై దాడి చేయడంతోపాటు దురుసుగా ప్రవర్తించడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటన బూర్గంపహాడ్ మండలం ఇరవెండి బీట్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కోసుగుంపు గ్రామంలోని పోడు సాగుదారులకు చెందిన భూముల్లోకి అటవీ అధికారులు జేసీబీలతో వెళ్లి కందకాలు తీయిస్తుండగా గిరిజన మహిళలు అడ్డుకున్నారు.

### సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తూ

# ఎప్పటికప్పుడు ఫైల్స్ క్లియర్ చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి
- కలెక్టరేట్ పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- విధులకు సకాలంలో హాజరు కావాలి
- ఏఐ టూల్స్ వంటి ఆధునిక సాంకేతికతను అధికారులు అంది పుచ్చుకోవాలి
- కలెక్టరేట్ రెవెన్యూ సిబ్బంది పని తీరుపై వివిధ సెక్షన్ల అధికారులు, సిబ్బందితో సమీక్షించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం, నవభూమి బ్యూరో, జూన్ 20:** అధికారులు, సిబ్బంది సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు ఫైల్స్ క్లియర్ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి కలెక్టరేట్ రెవెన్యూ సిబ్బంది పని తీరుపై వివిధ సెక్షన్ల అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కలెక్టరేట్ లో పని చేసే సిబ్బంది మొత్తం ఒక బృందంగా పని చేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని, ప్రజలకు, అధికారులకు మంచి వారధిగా సిబ్బంది పని చేయాలని అన్నారు. సోమవారం వచ్చే ప్రజావాణి దరఖాస్తులు, ముఖ్యమంత్రి కార్యాలయం, మంత్రుల దగ్గర నుంచి వచ్చే ప్రజావాణి దరఖాస్తులు నెలల తరబడి పెండింగ్ పెట్టడానికి వీలు లేదని, మన పరిధిలో సమస్య పరిష్కారం ఐతే వెంటనే చేయాలని, లేని పక్షంలో సంబంధిత కారణాలు తెలుపుతూ ఫైల్ క్లోజ్ చేయాలని, లబ్దిదారునికి ఎందుకు ఆ పని చేయలేక పోతున్నామో కారణాలతో కూడిన లేఖ రాయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి శాఖ తమ పరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ పై రెగ్యులర్ గా సమీక్షలు నిర్వహించాలని అన్నారు. సమస్యలను పరిష్కరించే ధోరణితో అధికారులు,సిబ్బంది పని చేయాలని అన్నారు. కలెక్టరేట్ లో ఆఫీస్ సబార్డినేట్ నుంచి సూపరింటెండెంట్ వరకు అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, సకాలంలో కార్యాలయానికి హాజరు కావాలని, అనుమతి తీసుకుని మాత్రమే సెలవుపై వెళ్లాలని అన్నారు. కలెక్టరేట్ లో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత కల్పించాలని, కలెక్టర్ టాయిలెట్ ఎంత నీట్ గా మెయింటైన్ చేస్తామో పబ్లిక్ టాయిలెట్స్ కూడాను అలాగే మెయింటైన్ చేయాలని, టాయిలెట్స్ ఎవరు ఎప్పుడు క్లీన్ చేయాలో సిబ్బంది షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. కలెక్టరేట్ లో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రోటోకాల్ పకడ్బందీగా అమలు చేయాలని, సీఎం, మంత్రుల మీటింగ్, పబ్లిక్ ప్రోగ్రాం, జిల్లా స్థాయి సమీక్షలకు పాటించాల్సిన ప్రోటోకాల్, ఫుడ్, ఆహ్వానం, సౌండ్, మినీట్స్ తయారు చేయడంపై స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ తయారు చేసి, ప్రతి అధికారికి వారి వారి బాధ్యతలు అప్పగించాలని అన్నారు. జిల్లా పరిపాలనలో ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ ను ఉపయోగించి సులువుగా పనులు ఏ విధంగా పూర్తి చేయగలుగు తామో వివరిస్తూ అధికారులకు త్వరలోనే వర్క్ షాప్ ఏర్పాటు చేస్తామని, భవిష్యత్తు లో ఏఐ టూల్స్ చాలా కీలక పాత్ర పోషిస్తాయని, ఆధునిక సాంకేతికతను అధికారులు అందిపుచ్చుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టరేట్ విభాగాలకు చెందిన సెక్షన్ ఇంచార్జి లను పరిచయం చేసుకుని వారు నిర్వహిస్తున్న విధులపై పలు సూచనలు చేశారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ ను కలిసిన రామన్నగూడెం గిరిజనులు



**అశ్వారావుపేట రూరల్ జూన్ 20 నవభూమి :** రామన్నగూడెం గ్రామపంచాయతీలో ఎప్పటినుండో అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు శాశ్వత ప్రాతిపదికన పరిష్కారం చూపాలని రామన్నగూడెం గిరిజనులు హైదరాబాద్ లో జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను కలిసి సమస్యలు వివరించటం జరిగింది. రామన్నగూడెం గ్రామ సర్వే నెంబర్ 30,36,39 లలో ఉన్న జిల్లా కలెక్టర్ ఆర్డర్స్ మరియు గౌరవనీయులైన హైకోర్టు ఆర్డర్స్ ప్రకారం వెంటనే జాయింట్ సర్వే నిర్వహించి భూములను అప్పగించాలని కోరారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు కూడా గిరిజనులకు మంజూరు చేయకుండా గిరిజనేతరులకు మాత్రమే మంజూరు చేయటం జరిగిందని, వెంటనే అర్హులైన గిరిజనులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని వారు కోరారు. పై విషయాలపై సానుకూలంగా స్పందించిన జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ మీ సమస్యను పరిష్కారం చేసి గిరిజనులకు న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులను కలిసిన వారిలో దిశా ఫౌండేషన్ సేవ సొసైటీ అధ్యక్షులు సాగర్, వైస్ చెర్మన్ బానోతూ నందు నాయక్, రామన్న గూడెం గ్రామస్తులు మడకం నాగేశ్వరరావు, మడకం కన్నారావు, కోర్స శ్రీను, కోర్స నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన భూభారతి రెవెన్యూ సదస్సులు




**ఎర్రుపాలెం,నవభూమి,జూన్ 20:**రైతుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతిచట్టం తెచ్చి రైతు లకు సత్వరన్యాయం జరిగే విధంగా ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సులు శుక్రవారంతో ముగిసినట్లు తహసిల్దార్ మన్నే ఉషా శారద తెలిపారు.ఎర్రుపాలెం మండలపరిధిలోనికొత్తపాలెం,రేమిడిచర్ల గ్రామాలలో శుక్రవారం నిర్వహించిన రైతు సదస్సులలో తాసిల్దార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సద స్సులు రైతులకు ఎంతోఉపయోగకరమని అన్నారు.ఈ రెవెన్యూ సదస్సులు ఈనెల 3 నుంచి ప్రారంభమై నేడు 20వతేదీ గురు వారంతో ముగిసినట్లు తెలిపారు.రేమిడి చర్ల రెవెన్యూ సదస్సులో రేమిడిచర్ల,రంగ గూడెం,త్రిపురారంరెవిన్యూలకుసంబంధించి185 దరఖాస్తులు,కొత్తపాలెం రైతు సదస్సులో86 దరఖాస్తులు శుక్రవారం అందినట్లుఅధికారులు తెలిపారు.మండల వ్యాప్తంగాఅన్నిరెవెన్యూ గ్రామాల్లో మూడో తేదీ నుండి నేటి వరకు మొత్తం 3064 దరఖాస్తులు రైతుల నుండి అందినట్లు తాసిల్దార్ ఉషా శారద తెలిపారు.ఈ కార్య క్రమంలో ఆర్ఐలు ఎస్ రవికుమార్,బి రాజశేఖర్,ఏఎస్ఓ షేక్ జాన్ దర్గా సాహె బ్,యుడి సి శిరీష,చందు,నరేష్,వరలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## భూమిలేని వ్యవసాయ కార్మికులకు

# ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలి

### బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు



**బూర్గంపాడు జూన్ 20 నవభూమి:** భూమి లేని వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసైన్మెంట్ భూములకు పట్టాలు ఇవ్వాలి. అసైన్మెంట్ భూములు బిఆర్ఎస్ ప్రభుత్వం లో అక్రమాలు జరిగాయని భూమి ఒకరిది అయితే పట్టాలు మరొకరికి అసైన్మెంట్ భూములకు ఇచ్చారని భూములు కోల్పోయిన కుటుంబాలకు మళ్ళీ తిరిగి అసైన్మెంట్ భూములు వారికి పట్టా భూ భారతిలో ఇవ్వాలని డిమాండ్ చేశారు పోడు సాగు రైతులకు అందరికీ పట్టాలు ఇవ్వాలని గత ప్రభుత్వం ఇచ్చిన పట్టాలకి రైతు బంధువ కొందరికి రావట్లేదని పట్టాలు ఉన్నాగాని ఫారెస్ట్ అధికారులు బలవంతంగా లాక్కొని జామా యిలు వేసి ఆదివాసి గిరిజనులను భూమి నుండి బయటికి నెట్టేసి కేసులు పెట్టి జైలుకు పంపిన సంఘటనలు అనేకమైన ఉన్నాయని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు కొట్టేసి ఫారెస్ట్ వారి చేతిలో ఉన్న భూమి ఆదివాసి గిరిజనులకు తిరిగి భూమి అప్ప జెప్పాలని, రైతు బంధువ వచ్చే విధంగా భూ భారతలో చేయాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 16 నెలలు కావస్తుంది ఇంత మట్టికి ఆత్మీయ భరోసా 12000 వేల ఆర్థిక సాహాయం అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 16 నెలలు అవుతున్న నేటికీ ఇచ్చిన ఆమెని అమలు చేసిన పాపాన పోలేదన్నారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు భూ భారతిలో అసైన్మెంట్ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న డిజిటల్ సర్వేను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.
మండలంలో వేల ఎకరాలు ఉన్న ప్రభుత్వం భూములు అన్నిటిని పేద వ్యవసాయ కార్మిక కుటుంబాలకు పంచి ఇవ్వాలన్నారు.
అర్హులైన పేదలందరికీ ఇవ్వాలి ఈ మండలంలో అసైన్మెంట్ భూముల నాన్ ట్రైబల్ చేతిలో బందీగా ఉన్నాయని ఆ భూముల్ని ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు ఇవ్వాలని అసైన్మెంట్ భూమి ఎస్సీ ఎస్టీ చేతిలో లేదని అన్నారు. వెంటనే ఆ భూములు సర్వే చేసి ఎస్సీ ఎస్టీలకు అప్ప జెప్పా ల్సిన అవసరం ప్రభుత్వం పై అధికారులపై ఉందని అన్నారు

## పినపాక ఎమ్మెల్యే పాయంకు నిరసన సెగ

**బూర్గంపహాడ్-నవభూమి :** తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సారపాక గ్రామస్తులు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కారు ఎదుట బైఠాయించి శుక్రవారం నిరసన తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. తాళ్లగొమ్మూరు పంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు.
కార్యక్రమం పూర్తయిన తర్వాత అక్కడి నుంచి ఎమ్మెల్యే బయటకు వస్తుండగా సారపాక గ్రామస్తులు.. ఆయన కారు ఎదుట బైఠాయించి తమ తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చామని, ఈవోకు సైతం సమస్యను వివరించినా పరిష్కారం కాలేదని ఆరోపించారు.

# హెచ్ఐవి నివారణలో విప్లవాత్మక విజయం - లెనకాపవిర్ ఔషధం




అమెరికాలో 1981లో ఎయిడ్స్ కేసులు మొదటగా నమోదు అయినపుడు అది ఎంత ప్రమాదమైన వ్యాధి అనేది పెద్దగా ఎవరికీ తెలీదు. దానికి కారణం అయిన హెచ్ఐవి వైరస్ ని 1983లో కనుగొన్న తరువాత ప్రపంచం అంతా ఒక్కసారి ఉలిక్కి పడింది. అప్పటి నుంచి హెచ్ఐవి మీద ప్రయోగాలు జరుగుతూనే ఉన్నాయి. కానీ ఇప్పటి వరకు వైరస్ ను చంపే మందు ఒక్కటి కూడా కనుగొనబడలేదు. వైరస్ ఒక్కసారి శరీరం లోకి ప్రవేశించింది అంటే దాన్ని చంపడం లేదా బయటికి పంపడం ఏ మందు వల్ల కూడా అవదు. ఎలాంటి వ్యాధికారక జీవులనైనా ఎదుర్కోవడానికి మనిషికి వ్యాధినిరోధక శక్తి ఉంటుంది. దానికి కారణం సిడి-4 కణాలు. ఇవి శరీరంలోకి ప్రవేశించే హానికర జీవుల్ని అంతం చేస్తాయి. హెచ్ఐవి మనిషి యొక్క వ్యాధి నిరోధక శక్తి ని దెబ్బ తీస్తుంది. ముఖ్యంగా సిడి-4 కణాలను నిర్వీర్యం చేస్తుంది. అందువల్ల హెచ్ఐవి సోకిన వ్యక్తుల్లో ఇతర వ్యాధులు పెరిగే అవకాశం ఎక్కువ. అవి ఎక్కువ అయ్యి సిడి-4 కణాలు సంఖ్య తగ్గితే వ్యక్తి ఎయిడ్స్ స్థాయికి వెళ్ళినట్టే. ఇప్పటి వరకు హెచ్ఐవి కి కానీ ఎయిడ్స్ కి కానీ చికిత్స లేదు. కేవలం వైరస్ సోకకుండా జాగ్రత్తగా ఉండటం తప్ప. ఒకవేళ సోకితే, వైరస్ సంఖ్య పెరగ కుండ చేసే ఔషదాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అందుకే హెచ్ఐవి విషయంలో అవగాహన ఒక ఔషదం మరియు నిర్లక్ష్యం ఒక ప్రమాదం అని చెప్పవచ్చు. అమెరికా లోని ఔషద నియంత్రణ సంస్థ హెచ్ఐవి ని నివారించడానికి లెనకాపవిర్ అనే కొత్త ఔషదాన్ని ఎజ్టుగో అనే పేరుతో ఆమోదించింది. ఈ ఔషధం ఇంతకు ముందే ఆమోదం పొందినప్పటికీ అది కొంతమందికే పని చేస్తుంది. కానీ ఎజ్టుగో అన్ని హెచ్ఐవి రావడానికి అవకాశం ఉన్న వ్యక్తుల్లో సమర్థవంతంగా వైరస్ రాకుండా అడ్డుకుంటుంది. 2024లో సైన్స్ జర్నల్ ఈ ఔషదాన్ని 2024 సంవత్సరం యొక్క గొప్ప ఆవిష్కరణగా గుర్తించింది. ఈ ఔషదం యొక్క తయారీకి దాదాపుగా 20 సంవత్సరాలు పట్టింది. అయిదు శతాబ్దాల పరిశోధనలలో ఏ సంస్థ సాధించని ఘనత గిలియడ్ సంస్థ సాధించింది. ఈ సంస్థ రూపొందించిన ఎజ్టుగో హెచ్ఐవి టైపు-1 కాప్సిడ్ నిరోధకం తరగతికి చెందిన యాంటీ రెట్రోవైరల్ డ్రగ్. ఈ సంస్థ ఈ ఔషధ పరీక్ష కోసం చేపట్టిన పర్పస్-1 మరియు పర్పస్-2 అనే రెండు క్లినికల్ ట్రయల్స్ అద్భుతమైన ఫలితాలను ఇచ్చాయి. పర్పస్-1 ట్రయల్ లో, 2134 మంది కొండోమ్ లేకుండా శృంగారం జరిపే ఆఫ్రికన్ మహిళలకు లెనకాపవిర్ ఇంజెక్షన్ ను చర్మం కింద (సబ్క్యూటేనియస్ ఇంజెక్షన్) నుంచి ప్రతీ ఆరు నెలలకు ఒక్కసారి ఇవ్వగా ఒక్కరికి కూడా హెచ్ఐవి సోకలేదు. అంటే 100 శాతం హెచ్ఐవి నివారణ జరిగిందని నిర్ధారణ అయ్యింది. పర్పస్-2 ట్రయల్ లో, 2179 మంది కొండోమ్ లేకుండా శృంగారం జరిపే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మహిళలు, పురుషులు మరియు లింగ మార్పిడి జరిగిన మహిళలు, పురుషుల్లో కేవలం ఇద్దరికీ మాత్రమే హెచ్ఐవి సోకింది. అంటే దాదాపు 99.9 శాతం నివారణ జరిగిందని నిర్ధారణ అయ్యింది. స్వతహాగా ఉన్న ఔషద నిరోధక శక్తి చేత హెచ్ఐవి వైరస్ అన్ని ఔషదాలను తట్టుకుంటుంది. లెనకాపవిర్ అలా కాదు. అన్ని ఇతర ఔషదాల్లాగా ఒక్క దశలో కాకుండా వైరస్ యొక్క జీవిత చక్రంలో ఉన్న అన్ని దశలలోను వైరస్ ను అడ్డుకుంటుంది. అందుచేత లెనకాపవిర్ ని నిరోధించే శక్తి వైరస్ కి ఉండదు. ప్రస్తుతం దీనిని తయారు చెయ్యడానికి చాలా ఖర్చు అవుతుంది. గిలియడ్ సంస్థ లెనకాపవిర్ ధర 28218 డాలర్లుగా ప్రకటించింది. ఒక మనిషికి ఒక సంవత్సరానికి రెండు డోసులకు కలిపి ఈ ధర. అధిక ధర కారణంగా ప్రతీ ఒక్కరికీ దీన్ని కొనే స్థాయి ఉండక పోవచ్చు. కొంతమంది ప్రముఖులు లెనకాపవిర్ జెనెరిక్ ధర 40 డాలర్లుగా ఉండ వచ్చని, అది ఇంకో అయిదు సంవత్సరాలలో పెరిగే అవసరం దృష్ట్యా ధర ఇంకా తగ్గి 25 డాలర్ల వరకు అవ వచ్చని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాదు హెచ్ఐవి మరియు ఎయిడ్స్ నివారణ కోసం పని చేసే ఐక్యరాజ్య సమితి కూడా ఈ ఔషదం ధరను తగ్గించమని గిలియడ్ సంస్థకు మనవి చేసింది. వీటి అన్నిటిని దృష్టిలో పెట్టుకుని ప్రపంచ ఆరోగ్య సంస్థ వచ్చే నెల, అనగా జులై 2025లో ఈ ఔషదం గురించి కొన్ని మార్గదర్శకాలను విడుదల చేయబోతుంది. అభినందించ దగ్గ విషయం ఏమిటంటే గిలియడ్ సంస్థ 120 దేశాలలో ఉచిత లైసెన్సుతో జెనెరిక్ ఔషదంగా ఇవ్వడానికి ఒప్పుకుంది. ఏ సంస్థ కూడా ఉచితంగా లైసెన్సు ఇవ్వదు. గిలియడ్ సంస్థ కూడా ఉచితంగా లైసెన్స్ ఇవ్వకపోతే లెక్క లేనంత డబ్బు సంపాదిస్తుంది. కానీ అది అలా చేయట్లేదు. దీని వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అందరికీ ఈ ఔషదం లభించే వీలుంది. ఇప్పటి వరకు ఈ ఔషదం అమెరికాలో మాత్రమే ఆమోదం పొందింది. ఇతర దేశాలలో కూడా ఆమోదం పొందితే చాలా మంది, ముఖ్యంగా చిన్న పిల్లలు తల్లి దండ్రుల నుంచి సంక్రమించే హెచ్ఐవి బారిన పడకుండా సురక్షితంగా ఉండడానికి అవకాశం ఉంది.

**రామ్ సంకుల, రీసెర్చ్ అనలిస్ట్**
**అశ్వారావుపేట, సెల్: 9603939033**

# విపత్తుల నిర్వహణకు సిద్ధంగా ఖమ్మం జిల్లా యంత్రాంగం

- ఖమ్మం జిల్లాలో మూడు నెలలు ఎన్డిఆర్ఎఫ్ బృందాల స్టేషనింగ్ - కలెక్టర్ దురిశెట్టి కీలక ఆదేశాలు
- వరదలపై ముందస్తు చర్యలు - పునరావాస కేంద్రాల మాపింగ్‌పై సోమవారానికి డెడ్‌లైన్
- విపత్తుల్లో ప్రజలకు భరోసా కలిగించేలా పని చేయాలి - కలెక్టర్ సమీక్షలో సూచనలు





**ఖమ్మం నవభూమి బ్యూరో, జూన్ :0:** విపత్తుల నిర్వహణకు పకడ్బందీగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి విపత్తుల నిర్వహణపై ఎన్డిఆర్ఎఫ్ బృందం, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో 3 నెలల పాటు ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు స్టేషన్ లో ఉండేలా చర్యలు చేపట్టి, అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా అధికారులు పూర్తి చేయాలని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిహాబిలిటేషన్ సెంటర్ లను ముందుగా గుర్తించాలని, అవసరమైన పక్షంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లను కూడా రిహాబిలిటేషన్ సెంటర్ గా ఏర్పాటు చేయాలని, ఏ ప్రాంతం ప్రజలను ఏ సురక్షిత ప్రాంతానికి తరలిస్తారు అనే విషయమై మ్యాపింగ్ చేసి సోమవారం నాటికి వివరాలు అందించాలని అన్నారు. వాతావరణ శాఖ నుంచి వరద ముప్పు ఉందని హెచ్చరిక రాగానే జిల్లాలో హెలికాప్టర్ అందుబాటులో పెట్టుకోవాలని, వరద సమయంలో అవసరమైన బోట్లు, రోప్స్, లైఫ్ జాకెట్, మైక్స్, లైట్లు, జేసిబి , క్లినింగ్ ఎక్విప్మెంట్ మొదలగు సామాగ్రి డివిజన్, గ్రామం వారీగా అందుబాటులో పెట్టాలని అన్నారు. వరద తర్వాత పారిశుధ్య నిర్వహణకు సంబంధించి సిబ్బంది, జవాన్ లను ఇళ్ల వారీగా కేటాయించాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన బ్లాంకెట్, బట్టలు, ఆహార సామాగ్రి గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సిద్ధం చేసుకోవాలని అన్నారు. విపత్తుల సమయంలో ప్రజలు ప్యానిక్ కాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, జిల్లా యంత్రాంగంతో ఎలా సహకరించాలి వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలో విపత్తు నిర్వహణ కోసం అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉంచుకోవాలని, వాటి పనితీరు ఒక్కసారి చెక్ చేయాలని కలెక్టర్ తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సన్నద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, ఎన్డిఆర్ఎఫ్ బృందం కమాండర్ ఎస్. గౌతం, ఏ.ఎస్.ఐ మద్దిలేటి, హెడ్ కానిస్టేబుల్స్ జగదీష్, సురేష్ కుమార్, కానిస్టేబుల్స్ రియాజుద్దీన్ , కె. జనార్ధన్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేద్దాం

## ఎంపీ రఘు రాంరెడ్డి

**కొత్తగూడెం జూన్ 20 నవభూమి ప్రతినిధి:** చుంచుపల్లి మండలంలోని నందాతండా, ధన్ బాద్, గౌతంపూర్, రుద్రంపూర్, పెనగడప గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎంపీ రామ సహాయం రఘు రాంరెడ్డి పాల్గొన్నారు. మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, పెదబాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తదితర కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆత్మీయ సమావేశంలో ఎంపి మాట్లాడుతు కాంగ్రెస్ సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలియచేయడానికి సంతోషిస్తున్నామన్నారు. వివిధ వర్గాలను, సంఘాలను, సంస్థలను వ్యక్తులను సంప్రదించి, వారి సమస్యలను విశ్లేషించి ఓ తేజోవంతమైన మరియు సమగ్ర సుస్థిర తెలంగాణను అభివృద్ధి పరచే విధంగా ముందుకు వెళుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లోని ప్రతీ హామీని తప్పకుండా అమలుచేసి తెలంగాణ ప్రజల భవిష్యత్తును బంగారు బాటలో ముందుకు నడిపిస్తామని యావత్తు తెలంగాణ సమాజానికి హామీ ఇస్తున్నామని తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో చుంచుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంతోటి పాల్, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కాంగ్రెస్ నాయకుడు జేవిఎస్ చౌదరి, రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి,



పథకాలను వివరించారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేసి ఇంకా ముందుకు తీసుకుపోవడానికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో దగా పడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టే విధంగా మేనిఫెస్టోను రూపొందించడమే కాక వాటిని టెలికాం బోర్డు సభ్యులు బోదాసు కనకరాజు, ఆర్టీఏ బోర్డు సభ్యులు బాదర్ల జోషి, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, ఎస్ పితాంబరం, కాంగ్రెస్ నాయకులు బాల పాసి, తలుగు అనిల్, రావి రాంబాబు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ శ్రేణులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు మహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

## అశ్వరావుపేట నియోజకవర్గం పర్యటనలో మంత్రి పొంగులేటి





**ములకలపల్లి జూన్ 20 నవభూమి:** పేదల కలలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ప్రభుత్వం పయనిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం అశ్వరావుపేట నియోజకవర్గం లోని చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మరియు ములకలపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించి ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మరియు భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో 130 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా నునావత్ పార్వతి భర్త నాగేశ్వరరావు ఇందిరమ్మ,ఇంటి పనులకు మంత్రి భూమిపూజ నిర్వహించారు. అనంతరం తిప్పనపల్లి గ్రామంలో కోటి 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అన్నపురెడ్డిపల్లి మండలం మర్రిగూడెం గ్రామంలో 34 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అట్ల లక్ష్మి భర్త మోహన్ రావు ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ నిర్వహించారు. ములకలపల్లి మండలం మాదారం గ్రామంలో 24 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా పుష్పలత ఇందిరమ్మ ఇంటి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ పర్యటనలో భాగంగా మొత్తం ఐదు హై లెవెల్ బ్రిడ్జి పనులు చంద్రుగొండ మండలం సీతాయి గూడెం రెండు కిలోమీటర్లు వద్ద 3.20 కోట్లు,అన్నపురెడ్డిపల్లి మండలం కంపగూడెం గ్రామం కిలోమీటరు వద్ద 3.25 కోట్లు, ములకలపల్లి మండలం చింతలపాడు మూడు కిలోమీటర్లు వద్ద 2.10 కోట్లు మరియు ములకలపల్లి మండలం పాతూరు గ్రామం అర కిలోమీటరు వద్ద 1.60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న హై లెవెల్ బ్రిడ్జ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.రాష్ట్రంలో ప్రతి పేదవాడి సొంతింటి కల సహకారం చేసేందుకు గాను మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లను మంజూరు చేశామన్నారు. దీనిలో భాగంగా అశ్వరావుపేట నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా ఈ గిరిజన ప్రాంతానికి 1000 అదనపు ఇందిరమ్మ ఇండ్లను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. తిప్పనపల్లి గ్రామంలో 130 ఇండ్లు మంజూరు అయ్యాయని అందులో 75 పైగా ఇళ్ల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతుందని, మిగిలిన ఇండ్ల నిర్మాణం కూడా వేగవంతంగా చేపట్టాలని లబ్ధిదారులను మంత్రి కోరారు.రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు దశలవారీగా ప్రతి సోమవారం నిధులను విడుదల చేయడం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 17 వేల కోట్లు రుణమాఫీ చేయగా,ప్రస్తుత ప్రభుత్వం 10 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయలను రైతులకు మాఫీ చేసిందన్నారు.రైతు భరోసా పథకం కింద ఇటీవల తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసినట్లు మంత్రి చెప్పారు.పేదల సంక్షేమానికై ఉచిత విద్యుత్,500 కే గ్యాస్,ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో పేదల సంక్షేమానికి పెద్దపీట ఈ ఇందిరమ్మ ప్రభుత్వం వేస్తుందని అన్నారు. చంద్రుగొండ మండలంలోని వెంగళరావు సాగర్ ప్రాజెక్టు పునరుద్ధరణకు 33 కోట్లు మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. అశ్వరావుపేట నియోజకవర్గ పర్యటనలో భాగంగా మంత్రి వెంగళరావు సాగర్ ప్రాజెక్ట్ పునర్నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రాజెక్టు మరమ్మత్తులు, సర్క్యులర్ బీచ్ నిర్మాణం తదితర పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. 2019 వరదల్లో తీవ్రంగా దెబ్బతిన్న ఈ ప్రాజెక్టు సమస్యను గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ప్రాంత రైతులకు వెంగళరావు సాగర్ ప్రాజెక్టు జీవనాధారం అని అన్నారు. గత ప్రభుత్వానికి ఈ గిరిజన ప్రాంతం ఇందులోని పంట పొలాలు కనిపించలేదని, పెద్ద పెద్ద ప్రాజెక్టులు వైపే చూసింది కానీ, కనీసం ఆలోచన లేకుండా వెంగళరావు ప్రాజెక్ట్ మరమ్మతులకు నిధులు ఇవ్వలేదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మరియు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ కృషితో ఈ ప్రాజెక్టుకు జీవం పోసే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా చిట్ట చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రాజెక్టులకు గౌరవం ఇవ్వని వారి పాలనతో పోలిస్తే ప్రజల ఆశయాలకు అనుగుణంగా వారి ఆశయాలను నెరవేర్చే విధంగా ఈ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని మంత్రి చెప్పారు. ఈ పర్యటనలో హౌసింగ్ పిడి శంకర్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు,ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వరరావు మరియు జిల్లా అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్న డాక్టర్ విజయ్ కుమార్

### అత్యంత క్రిటికల్ కేసులకు వైద్యం అందించినందుకు గాను ఉత్తమ డాక్టర్ అవార్డు



**అశ్వారావుపేట టౌన్ జూన్ 20 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం డాక్టర్ విజయ్ కుమార్ ఇప్పుడు ఈ పేరు అశ్వారావుపేట పరితర ప్రాంతాలలో ఎక్కడ విన్న ఆయన గురించే ప్రజలు మాట్లాడుకుంటున్నారు. 2023 లో డిప్యూటేషన్ మీద ఈ ప్రాంతానికి వచ్చి పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుంది. వచ్చిన దగ్గర నుండి పేద ప్రజలకు సేవ చేయడంలో నిమగ్నమయ్యారు. ఎంతో సౌమ్యుడు గా పేరుపొందిన డాక్టర్ విజయ్ కుమార్ పాము కాటుకు, గడ్డి మందు తాగిన వారికి వారి వైద్యంతో చాలా ప్రత్యేకతను చాటుకున్నారు. ఆ వైద్యమే ప్రజలను గవర్నమెంట్ హాస్పటల్ వైపు నడిపిస్తుంది. ఇదే కాక బ్రెయిన్ మలేరియా, రక్తనాళాలు తగ్గిపోయిన కేసులు, వీటితోపాటు సాధారణ షుగర్ బీపీ కేసులలో కూడా చక్కటి వైద్యం అందిస్తున్నారు. ఇక్కడికి వచ్చిన తక్కువ కాలంలోనే చక్కటి వైద్యం అందిస్తూ ప్రాముఖ్యంగా ప్రాణాంతకమైన గడ్డి మందు తాగిన ఐదు కేసులను క్రిటికల్ గా మారిన తరుణంలో తనదైన వైద్యంతో వారిని బతికించడం జరిగింది. అదేవిధంగా పాము కాటు కేసులు కూడా అందుకు అందుకుగాను శుక్రవారం పాల్వంచలో డి సి హెచ్ ఎస్ రవిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన డిస్ట్రిక్ట్ డాక్టర్స్ మీటింగ్ లో అశ్వరావుపేట ప్రభుత్వ హాస్పిటల్ లో విస్తృత సేవలు అందించినందుకు డాక్టర్ విజయకుమార్ కు జిల్లా బెస్ట్ డాక్టర్ అవార్డు ప్రకటించారు. ఈ అవార్డు హెల్త్ కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా డాక్టర్ విజయ్ కుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా పెద్దలు ఆయన చేసిన సేవలను కొనియాడారు ప్రభుత్వ అధికారులతో పాటు అనేకమంది ప్రజలు ఆయన చేసిన సేవలను కొనియాడుతున్నారు, ఈ సందర్భంగా డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ అశ్వరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కలెక్టర్ జితేష్ వి పటేల్, డి సి హెచ్ ఎస్ రవిబాబు ఆసుపత్రి స్టాఫ్ వీరందరి సహకారంతోనే రిస్క్ తీసుకొని మరి వీరందరినీ కాపాడగలిగాము అని తెలియజేశారు. అదేవిధంగా ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే సేవలను వినియోగించుకోవాలి అని తెలియజేశారు.

## మార్ధవ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి పొంగులేటి



**సత్తుపల్లి, నవభూమి, జూన్ 20 :** ప్రభుత్వ ఉపాధ్యాయుడు బండి చెన్నకేశవరెడ్డి కుమారుడు బండి మార్ధవ్ వెంకటేశ్వర రెడ్డి ఇటీవల మరణించగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆయన మార్ధవ్ చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు., ఆయన వెంట రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, టి జి ఐ డి సి చైర్మన్ మువ్వా విజయ్ బాబు బండి మార్ధవ్ మృతి సంఘటనపై ఆయన సమీప బంధు మందపాటి ఉమామహేశ్వర్ రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, తోట సుజల రాణి,మలి రెడ్డి పూర్ణచంద్రారెడ్డి , మందపాటి రవీందర్ రెడ్డి పద్మజ్యోతి, తోట గణేష్ , కమల్ పాషా, అనిల్ కొత్తూరు కోటేశ్వరావు, నాగరాజు, కాంతారావు,సత్తుపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కీర్తన గోల్డ్‌లోన్ బ్యాంక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ జల్లిపల్లి




**అశ్వారావుపేట టౌన్ జూన్ 20 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం అశ్వారావుపేట గ్రామంలోని ఆర్టీసి బస్ స్టాండ్ ఎదురుగా ఈ రోజు నూతనంగా ఏర్పాటు చేసిన కీర్తన గోల్డ్ లోన్ బ్యాంక్ ప్రారంభోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన అశ్వారావుపేట మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సంకా ప్రసాద్ స్థానిక వ్యాపారస్తులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశ్వారావుపేట మండల మరియు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు మీకు అవసరాల నిమిత్తం గోల్డ్ లోన్ కావాలనుకునే వారు కీర్తన గోల్డ్ లోన్ బ్యాంక్ లో తక్కువ వడ్డీ రేట్లకు లోన్ ఇవ్వడం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్నీ సద్వినియోగం చేసుకొని బ్యాంక్ వారి అభివృద్ధికి సహకరించ గలరని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారస్తులు కుంచం సుబ్బారావు, జల్లిపల్లి నారాయణ రావు, మాటూరి విజయ్, కుంచం వేంకటేశ్వర రావు, నరసింహారావు, శ్రీను, అశోక్, బ్రాంచ్ హెడ్ బుచ్చిబాబు,మేనేజర్ నాగరాజు, సిబ్బంది రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బంక్ యజమానులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- డీఎస్ఓ చందన్ కుమార్



**ఖమ్మం రూరల్, నవభూమి, జూన్ 20:** పెట్రోల్ బంక్ యజమానులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని డిఎస్ఓ చందన్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల ముద్దులపల్లి గ్రామపంచాయతీ లోని స్తంభాద్రి పెట్రోల్ బంక్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం బంకుకు సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీ చేశారు. తర్వాత వినియోగదారుల అవసరార్థం కోసం వినియోగించే తాగునీరు, గాలి మిషన్లను, మరుగుదొడ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెట్రోల్ బంక్ యజమానులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని, అంతేకాకుండా వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పెట్రోల్ బంక్ నిర్వాహకులు ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ సమ్మయ్య, డిటి సిఎస్ విజయబాబు, నాగలక్ష్మి, పెట్రోల్ బంక్ యజమాని తదితరులు పాల్గొన్నారు.

## విలేఖరిని బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు



**మేడిపల్లి, నవభూమి,జూన్ 20:** విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్ట్ ను బెదిరించడంతో ఓ వ్యక్తిపై కేసు నమోదు అయిన సంఘటన మేడిపల్లి పోలిస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సిఐ గోవింద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం న్యూస్ తెలంగాణ దినపత్రికలో పని చేస్తున్న జర్నలిస్టు విధి నిర్వహణలో భాగంగా అక్రమ నిర్మాణంపై కథనం రాయడంతో బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీకి చెందిన దయ్యాల మహేష్ అను వ్యక్తి జర్నలిస్ట్ ఇంటికి వెళ్ళి అసభ్య పదజాలంతో దూషిస్తూ నా ఇంటిపై వార్త ఎందుకు రాసావు నీ అంతు చూస్తానని బెదిరింపులకు పాల్పడటంతో సదరు విలేకరి పోలీసులకు పిర్యాదు చేశాడు, విచారణ జరిపిన పోలీసులు 351(2),351 బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సిపిఐని బలియమైన శక్తిగా నిర్మిద్దాం

- జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్
- అట్టహాసంగా డివిజన్ మహాసభ





**ఖమ్మం రూరల్, నవభూమి, జూన్ 20 :** ఏదులాపురం మున్సిపాలిటీ లో సిపిఐ పార్టీని బలీయమైన శక్తిగా నిర్మాణం చేసుకుందామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో డివిజన్ మహాసభను మిడికంటి పెద వెంకటరెడ్డి, దొంతగాని వెంకన్న, మేళ్లచెరువు రవి అధ్యక్షతన నిర్వహించారు. తొలుత ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని దండి సురేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీని బలహీనపరచాలని ప్రత్యర్థులు పెట్టిన నిర్బంధాలను అధిగమించి వృక్షంగా నిలదొక్కుకున్నట్లు పేర్కొన్నారు. ఇందులో అమరుల త్యాగం, పోరాటం ఎంతో కీలకంగా పనిచేశాయన్నారు. ప్రభుత్వాల పాలనతో విసిగి వేసారిన ప్రజలు కమ్యూనిస్టుల ఆవశ్యకత కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రాజకీయ విశ్లేషకులు సైతం దీనిని నొక్కి చెబుతున్నారని అన్నారు. రాబోవు రోజులు కమ్యూనిస్టులవేనని, యువత క్రియాశీలకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 31, 32 డివిజనులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 31వ డివిజన్ కార్యదర్శిగా దొంతగాని వెంకన్న, సహాయ కార్యదర్శిగా మేళ్లచెరువు రవి, గణపరపు ఉపేందర్, 32 వ డివిజన్ కార్యదర్శిగా మామిడి సుదర్శన్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా బద్దల మల్లయ్య, పొన్నం ఉమేష్ ను ఎన్నుకున్నారు. ఈ డివిజన్లకు మిడకంటి పెద్ద వెంకటరెడ్డి, చెరుకుపల్లి భాస్కర్, ఓరుగంటి శేషగిరి, వెన్నం భాస్కర్ ను ఇన్చార్జులుగా నియమించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మెడకంటి పెద్ద వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు యడ్లపల్లి శంకరయ్య, చెరుకుపల్లి భాస్కర్, మాజీ ఎంపీపీ మేళ్లచెరువు లలిత, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఘనపరపు ఉపేందర్, పాలేరు నియోజకవర్గ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమారిటన్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో

# యోగా దినోత్సవం

**సికింద్రాబాద్-నవభూమి:** శారీరక, మానసిక భావోద్వేగ శాంతికి పెద్ద పీఠ వేసేలా సమారిటన్ పబ్లిక్ స్కూల్ సికింద్రాబాద్‌లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిపి 200 మందికిపైగా ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

**సమారిటన్ పబ్లిక్ స్కూల్ యోగా పట్ల నిబద్ధత**

సమారిటన్ పబ్లిక్ స్కూల్‌లో యోగా ఒక విడత కార్యక్రమం కాదు - అది పాఠ్య ప్రణాళికలో భాగంగా నిత్యావసరంగా ఉండే అంశం. ప్రతి విద్యార్థికి మానసిక స్థిరత్వం, ఏకాగ్రత, శారీరక దృఢత్వం పెంపొందించేందుకు ప్రతి వారానికి ప్రత్యేక యోగా తరగతులు నిర్వహించబడుతు న్నాయి. పోస్ట్-కోవిడ్ కాలంలో, పిల్లలలో గమనించబడుతున్న ఏకాగ్రత లోపం, ఆందోళన లాంటి సమస్యలకు యోగా సమర్థ పరిష్కారంగా నిలుస్తోంది

**నాయకుల సందేశం**

ఈ సందర్భంగా సమారిటన్ పబ్లిక్ స్కూల్ తరఫున ప్రిన్సిపాల్ టీచింగ్ టీమ్ మాట్లాడుతూ:"ఈ కాలంలో పిల్లలలో అంతర్గత శక్తిని వెలికితీయాలంటే పాఠ్య విజ్ఞానంతో పాటు శారీరక - మానసిక స్థైర్యం చాలా అవసరం. యోగా ద్వారా విద్యార్థుల్లో నైతిక విలువలు, నిబద్ధత, శాంతి వంటి శక్తులు పెంపొందుతాయి."

స్టేడియంలో రాష్ట్ర స్థాయి వేడుకలలో పాల్గొన్న సమారిటన్ టీం

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా వేడుకల్లో సమారిటన్ పబ్లిక్ స్కూల్ నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు:

- కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి
- తెలంగాణ గవర్నర్ శ్రీ విష్ణుదేవ్ వర్మ



- భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు
- ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ సాదుల మధుసూదన్
- యోగా నిపుణులు

వారు పిల్లల్లో భారతీయ సంప్రదాయాల పట్ల అవగాహనను పెంపొందించే సమారిటన్ పాఠశాల ప్రయత్నాలను కొనియాడారు.

**పిల్లల కోసం యోగా - జీవితాంత ప్రయోజనం**

యోగా వల్ల విద్యార్థులకు కలిగే లాభాలు:

- మెరుగైన ఏకాగ్రత- మెమొరీ
- ఒత్తిడి తగ్గింపు, ధైర్యం పెంపు
- శారీరక ఆరోగ్య పెంపు
- నియమిత జీవనశైలి
- ఆత్మవిశ్వాసం, సహనం, విలువలపై బలమైన పునాదులు

